


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 16 జూలై 2025 పేజీలు 12


# పెరిగిన ట్యాంకర్స్ బుకింగ్

- సకాలంలో కురవని వానలు
- డెలవరీ మీద దృష్టి సారించాలి
- అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి సూచన




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గత కొన్నిరోజులుగా ట్యాంకర్స్ బుకింగ్స్ పెరగడంతో.. ట్యాంకర్ బుకింగ్ డెలవరీ మీద దృష్టి సారించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు పడకపోవడం.. ఈ ఏడాది జూలై 3వ వారమైన సమృద్ధిగా వర్షాలు లేకపోవడంవల్ల.. చాలా ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దాంతో ట్యాంకర్ బుకింగ్ లు గత ఏడాదికంటే 36 శాతం పెరిగిందని, అలాగే డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, దానికనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.లిట్యాంకర్ డిమాండ్, సరళి..జలమండలి పరిధిలో దాదాపు 1135 ట్యాంకర్లు ఉన్నాయి. వీటిద్వారా రెండు షిఫ్టులలో ప్రజలకు నీరు సరఫరా జరుగుతుంది. నగరంలో ప్రధానంగా 6 డివిజన్లలో(6,15,9,18,22,10 డివిజన్లు) రోజూ బుకింగ్ అయ్యే ట్యాంకర్లలో అధిక శాతం ఇక్కడినుండే వస్తున్నాయి. ఫిల్లింగ్ స్టేషన్ లు 88 ఉండగా.. మొత్తం 140 ఫిల్లింగ్ పాయింట్స్ ఉన్నాయి.గత ఏడాది జూలై 1 నుంచి 14 తేదీ నాటికి.. 63,724 ట్యాంకర్ల డిమాండ్ ఉండగా, ఈ సంవత్సరం జూలై 14 నాటికి 86,520 ట్యాంకర్లను వినియోగదారులు బుకింగ్ చేసుకున్నారు. ఇది గత ఏడాదికంటే 36 శాతం అధికం.లిఇంకుడు గుంత తప్పనిసరి జలమండలి పరిధిలో దాదాపు 14 లక్షల కనెక్షన్లు ఉండగా.. కేవలం 42 వేల గృహాలే ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారు. అందులో 500 మంది.. వేసవి 75 రోజుల్లో 31 వేల ట్యాంకర్లు బుక్ చేసుకున్నారు. 42 వేల మంది 90 శాతం ట్యాంకర్లను అంటే.. 2.84 లక్షల ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. దీంతో జలమండలి వారి గృహాల్లో సర్వే చేసి.. వారికి ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించారు. దాంతో వారందరికీ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేసి, 90 రోజుల ప్రత్యేక ప్రణాళికలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలాగా అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. అలాగే, ఇప్పటివరకు 16 వేల మందికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధిలోని 300 గజాల పైన ఉన్న ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంతలు ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని.. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ వివిధ సందర్భాలలో పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దానిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని సైతం హెచ్చరించారు. ఇంకుడు గుంతలు లేని వారికి ట్యాంకర్ రేటు పెంచడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.వచ్చే నెల రోజుల్లో అలాంటి వారి జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ జలయజ్ఞంలో అందరూ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసారు.

# బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం బీసీ మహాధర్నా

### స్థానిక సంస్థలలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన బీసీ నేతలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా విద్య,ఉద్యోగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.ఛలో హైదరాబాద్కు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ , బీసీ మహాధర్నా ఇందిరాపార్కు ధర్నాచౌక్లో నిర్వహించారు.బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఈ ధర్నా నిర్వహించింది. సర్పంచులు,జెడ్పీటీసీ, ఎంపీటీసీ,వార్డు మెంబర్లు,కులసంఘాల జేఏసీలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ పెద్దమోసమని ఆగ్రహం వ్యక్తం చేసారు,కేసులు జైళ్ళకు భయపడేది లేదని రిజర్వేషన్లుసాధించేదాక పోరు ఆగదన్నారు.6నెలల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్రెడ్డి అన్నారని,కానీ 18నెలలు గడుస్తున్నా హామీ నెరవేరలేదని అన్నారు.కర్ణాటక సీఎం సిద్దరామయ్య దగ్గరకు పోయి నిలదీయాలా?అని శ్రీనివాస్గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆర్డినెన్స్ జీవో చెల్లదని మహారాష్ట్ర,బీహార్లో జరిగిన పరిణామలే ఇక్కడా జరుగుతాయన్నారు.జీవో చాక్లెట్తో జరిగేది ఏమీ లేదన్నారు .ప్రజల్ని కొనలేరని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధిచెప్తారని శ్రీనివాస్గౌడ్ పేర్కొన్నారు.మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కులసంఘాలు,బీసీ కులాలను విడదీసి రాజకీయం చేస్తున్నారని కులాలు ,పార్టీలు ఏవైనా అందరం బీసీలమనే భావన పెరగాలని అన్నారు.బీసీ సమాజం ఐక్యంగా ఉండాలని అన్నారు.ఢిల్లీకి అఖిలపక్షం ప్రతినిధులను తీసుకెళ్తా చెప్పిన సీఎం అఖిలపక్షాన్నితీసుకెళ్ళలేదని అన్నారు.తమిళనాడు, ఒడిస్సా,,మహారాష్ట్రలో ఆర్డినెన్స్లు కొట్టివేయపడ్డాయని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,

మిగతా 2లో

# డీసీ గారూ...ఈ రోడ్డు మరమ్మతు చేయరూ...!



కాప్రా, మేజర్ న్యూస్:డీసీ గారు జరా...ఈ రోడ్డు దుస్థితిని చూడండి. కాప్రా డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ లో ని నందిని హాస్పిటల్ నుండి రామాలయం కట్ట మైసమ్మ వరకూ రోడ్డు ఇలా అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డుపై వేలాది వాహనాలు రాకపోకలు జరుగుతాయి.అధ్వాన్నంగా మారిన ఈ రోడ్డును మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# హాయత్ నగర్ కల్లు కాంపౌండ్‌లో అధికారుల తనిఖీలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల హైద రాబాదులో కల్తీ కల్లుకు పలువురు ప్రాణాలు కోల్పో యిన నేపథ్యంలో అధికా రులు అప్రమ త్తమ య్యారు. ఇందులో భాగం గా జిహెచ్ఎంసి పరిధి లోని అన్ని కల్లు కాంపౌం డ్లను తనిఖీలు చేస్తున్నారు. ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం అధికా రులు హయత్ నగర్ కల్లు కాంపౌండ్‌లో తనిఖీలు నిర్వహిం చి, నమూనాలను సేకరి ంచి అక్కడే టెస్టులు చే శారు. ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ కాంపౌండ్ లో నిర్వహించిన టెస్టుల్లో పూర్తిస్థాయి రిపోర్టులు రానట్లయితే ల్యాబ్ కు తరలించి టెస్టులు నిర్వహి స్తామని తెలిపారు. ఈ టెస్టుల్లో కల్తీ జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటెల్లిజాయింట్‌తో కీళ్ల మార్పిడిలో విప్లవం

## డా. కృష్ణ కిరణ్ ఈ.. ఆధ్వర్యంలో హిప్ మాస్టర్స్ కోర్సులో లైవ్ సర్జరీల ద్వారా ప్రదర్శన

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగంలో విప్లవాత్మక అభివృద్ధిగా నిలిచిన "ఇంటెల్లిజాయింట్" సూక్ష్మ నావిగేషన్ టూల్‌ను, హైదరాబాద్‌లోని నోవోటెల్ ఎచ్ఐసిసిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక హిప్ మాస్టర్స్ కోర్సు సందర్భంగా లైవ్ సర్జరీల ద్వారా ప్రదర్శించారు." ఏ టు జడ్ హిప్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ సిఎంఈ కార్యక్రమానికి మెడికవర్ హాస్పిటల్స్ డైరెక్టర్ చీఫ్ %-% ప్రైమరీ రివిజన్ హిప్ అండ్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిపుణుడు డా. కృష్ణ కిరణ్ ఈ అధ్యక్షత వహించారు. ఇంటెల్లిజాయింట్ టూల్ ఒక కాంపాక్ట్ అధిక ఖచ్చితత కలిగిన శస్త్రచికిత్సా నావిగేషన్ వ్యవస్థ. ఇది హిప్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల సమయంలో సర్జన్లకు రియల్‌టైమ్ ఇంట్రాఆపరేటివ్ గైడెన్స్‌ను అందించి, శస్త్రచికిత్స ఖచ్చితతను పెంచి, ఇంప్లాంట్ స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా సంక్లిష్టమైన ప్రాథమిక మరియు పునరుద్ధరణ కేసులలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. అమెరికా సహా అనేక దేశాల నుంచి ప్రముఖ ఆర్థోపెడిక్ అధ్యాపకులు ఈ కోర్సులో పాల్గొనగా, దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, ట్రైనీలు పాల్గొన్నారు. లైవ్ సర్జరీలు, ఇంటరాక్టివ్ కేస్ డిస్కషన్లు, నూతన సాంకేతిక పరిజ్ఞానాలతో ఈ కోర్సు విద్యా పరంగా అనేక మందికి ప్రయోజనం చేకూర్చింది. ఈ సందర్భంగా డా. కృష్ణ కిరణ్ ఈ మాట్లాడుతూ "భారతదేశ ఆర్థోపెడిక్ సర్జరీ




పురోగతికి ప్రపంచ నిపుణులను, ఆధునిక సాంకేతికతను ఒకే వేదికపైకి తీసుకురావడం గర్వకారణం. ఇంటెల్లిజా యింట్ వంటి టూల్‌లు సర్జరీ ఖచ్చితతను మెరుగుపరచడంలో, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో గొప్ప ప్రయోజనం కలిగిస్తాయి. హిప్ మాస్టర్స్ కోర్సు ద్వారా యువ సర్జన్లకు శిక్షణ ఇచ్చి, రోగులకు ప్రపంచ స్థాయి చికిత్స అందించాలన్నదే మా లక్ష్యం." అన్నారు. శస్త్రచికిత్సా పద్ధతులు వేగంగా మారుతున్న నేపథ్యంలో, విద్యలో నిరంతర అభ్యాసం ఎంతో కీలకం. ఇలాంటి కార్యక్రమాలు భారతీయ సర్జన్లు గ్లోబల్ ప్రామాణికాలకు అనుగుణంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయి."ఈ కార్యక్రమం ఆర్థోపెడిక్ విద్యా రంగంలో భారత్‌ను మరో అడుగు ముందుకు నడిపించే ఘట్టంగా నిలిచింది. శస్త్రచికిత్సా ఉత్తమతకు, ఆవిష్కరణలకు కేంద్రంగా హైదరాబాద్ స్థానం మరింత బలపడింది.

## స్నేహబంధానికి-మానవత్వానికి మారుపేరు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్-వాసం కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన మల్ల యోధుడు, ప్రముఖ సంఘ సేవకుడు,ఆపదలోనున్న వారిని ఆపద్భంధువు,ధార్మిక,అధ్యాత్మిక,సామాజీక సేవా కార్యక్రమాల్లో తానుసైతం అంటూ ముందుకు వచ్చే వారిలో కార్వాన్ ప్రాంతానికి చెందిన ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ ఆకస్మిక మరణం అటు స్నేహితులను,పేద,ఘధ్యతరగతి,బస్తీ,యువజన,కుల సంఘాల వారిని తీరని దుఃఖానికి గురిచేసిందని, నిరంతరం ఆయన జీవితంలో అధికంగా స్నేహితులతోనే గడిపేవారని,ఆయన నిజమైన స్నేహబంధానికి ప్రతీకగా నిలిచి,స్నేహితులందరిని విడిచిపెట్టి పుణ్యలోకానికి వెళ్ళడం తమను ఎంతో బాధకు గురిచసిందిన కార్వాన్ ప్రాంతానికి చెందిన సంఘ సేవకుడు,బస్తీ,పద్మశాలి కుల సంఘం నేత,రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి వాసం కుమార్ తన ఆవేదనను వ్యక్తంచేశారు. ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ మరణం జంట నగరంతోపాటు యావత్తు తెలంగాణ,కర్ణాటక ,మహరాష్ట్రల్లోనున్న ఆయన అభిమానులను,ఆత్మీయులను ఎంతో ధుఃఖానికి గురిచేసిందని,ప్రతినిత్యం సాయంత్రం ఇంట్లో తన అప్త మిత్రులను తన ఇంటికి పిలిపించుకుని, వారితో ఎంతో సరదాగా,ఆనందంగా గడిపుతూ స్నేహితులతో ఎంతో నవ్వుతూ కనిపించే జగత్‌సింగ్ పహిల్వాన్ తమను విడిచిపెట్టిపోవడం అందరిని దుఃఖసాగరంలో ముంచేసిందని వాసం కుమార్ ప్రత్యేకంగా జగత్‌సింగ్ పహిల్వాన్‌తో ఉన్న అన్యోన్నమైన స్నేహ బంధం గురించి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని కన్నీళ్ళ పర్యంతం అయ్యారు. కరోనా సమయంలో కార్వాన్ పరిసర బస్తీల్లోనున్న పేద,మధ్య తరగతి కుటుంబాలకు నిత్యాసవర ప్యాకెట్లు పంచడమేగాక, అవసరమైన వారికి ఆర్థిక సహాయంనుకూడ అందజేసి,తన దాన గుణాన్ని చాటుకునేవారన్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను పెద్దగా ఇతరులముందే ఏమాత్రం గొప్పలు చెప్పుకునే సంస్కృతి ఆయనదికాదని, ప్రధానంగా దేవాలయాల నిర్మాణం,అన్నదానం,పేద కుటుంబాల ఆడ బిడ్డల పెళ్ళిలకు సహకారం అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేసే వ్యక్తికాదని,ఆయన మరణంను ఏవరు జీర్ణించుకోవడంలేదన్నారు. దాన,ధర్మాలు చేయడంలో ,ఆపదలోనున్న వారిని ఆదుకోవడంలోమాత్రం ముమ్మాటికి భోళా శంకరుడని,ఈ విషయం ఆయనవద్దకు వచ్చిన వారందరికి తెలిసిన విషయమేనని ఆయన తెలిపారు. జగత్‌సింగ్ పహిల్వాన్‌తో తనకు ఎంతో స్నేహబంధం ఉందని,అందుకే ఆయన స్నేహ బంధానిని మారుపేరుగా నిలిచేవారని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడికి ప్రార్థిస్తున్నట్లు వాసం కుమార్ తెలిపారు.

# మధురానగర్‌లో ...
# అకస్మాత్తుగా నిలిచిపోయిన విద్యుత్తు

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించిన అధికారులు, సిబ్బంది

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో సోమవారం తెల్లవారు జామున ఉన్నట్లుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఎట్టకేలకు విద్యుత్‌ను మధ్యాహ్నానికల్లా పునరుద్ధరించారు. వివరాలలోకి వెళితే...వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ బి-90 నుండి బి-100 వరకు, అదేవిధంగా ఏ-54 నుండి ఏ-58 వరకు విద్యుత్ లైను తెగి కరెంటు సరఫరా నిలిచిపోయింది. తెల్లవారు జామున 4 గంటలకు సంభవించిన ఈ పరిణామంతో ఆయా ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. విషయం తెలుసుకున్న ఏఈ తిరుపతిరావు, ఫోర్‌మెన్ మల్లారెడ్డిలు వెంటనే మరమ్మతు పనులకు పురమాయించారు. వారి పర్యవేక్షణలో కాంట్రాక్టర్ రమణారెడ్డి సారథ్యంలో సాధారణ కరెంటు తీగల స్థానంలో బంచ్ కేబుల్



వేసి మధ్యాహ్నం 3 గంటల కల్లా విద్యుత్ సరఫరా యధావిధిగా కొనసాగేలా చేశారని కాలనీ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు తెలిపారు. ఉదయం నుండి ఈ పనులను దగ్గరుండి




పర్యవేక్షించడం జరిగిందని ఆయన వివరించారు. కరెంటు తిరిగి రావడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి, కాలనీ సంక్షేమ సమితి వారి చొరవను స్థానికులు హర్షించారు.

## కాశీ పుణ్య క్షేత్రం ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ అస్థికలను నిమజ్జనం చేసిన కుటుంబీకులు-ఆత్మీయులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, ఆపదలోనున్న వారిని ఆదుకునే ఆపద్భంధువు, ఇచ్చిన మాటను నిలుపుకోవడం,తన ఇంటికి ఆర్థిక సహాయంకోసం వచ్చేవారికి అభయ హస్తం అందించే దానాత్ముడు,పుణ్యాత్ముడు ,మల్ల యోధుడు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన పార్థివ దేహనికి పురానాపూల్‌లోని హిందూ శ్మశాన వాటికలో సోమవారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియల కు వేలాది మంది అభిమానులు,స్నేహితులు, ఆత్మీయులు, కుల,బస్తీ, యువజన,వివిధ పార్టీల నేతలు,బంధు,మిత్రులు భారీగా తరలివచ్చి,కడసారిగా ఆయన పార్థివ దేహంమీద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన విషయం స్థానికులందరికి తెలిసిందే. . ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ అస్థికలను ఆయన కుటుంబ సభ్యులు,ఆత్మీయులందరుకల్సి మంగళవారం కాశీ పుణ్య క్షేత్రంకు వెళ్ళి కాశీ క్షేత్రంలో అస్థికలను నిమజ్జనం చేశారు.

## బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం బీసీ మహాధర్నా

**మొదటి పేజి తరువాయి** :పార్లమెంట్ బిల్లును ఆమోదించాలని కోరారు. రాబోయేది బీసీ ఉద్యమమేనని,తస్మాత్ జాగ్రత్త అని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. మధుసూధనాచారి(శాసనమండలి)మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఉత్పత్తి కులాలకు సంపదలో, రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని కోరారు..మేమెంతో మాకంత రాజ్యాధికారంలో అన్నిసామాజిక వర్గాలకు అవకాశం ఉండాలన్నారు. బీసీ ఉద్యమం తో మరోసారి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. బీసీల రిజర్వేషన్లను సాధించేదాకా బీఆర్ఎస్ ఉద్యమిస్తుందన్నారు. వద్దిరాజు రవి చంద్ర రాజ్యసభసభ్యుడు మాట్లాడుతూ బీసీ బిల్లు కోసం రాజ్యసభ,లోక్‌సభలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని,కానీ కాంగ్రెస్,బీజేపీలు మాట్లాడటం లేదని అన్నారు. బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత ఇవ్వాలని అన్నారు. విద్య,ఉపాధిలోనూ రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. గడిల కుమార్ గౌడ్ ధర్నాకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహా,స్వామిగౌడ్,తులా ఉమా,రవీందర్(ఎంపీటీసీ ఫోరం),గంగుల కరుణాకర్,జూలూరుగౌరీశంకర్ తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు,,బీసీ కమిషన్ పూర్వ ఛైర్మెన వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఫణిచంద్ర,కళ్యాణి,రవిముదిరాజ్(జెడ్‌పీటీసీ),పల్లెరవి(జర్నలిస్టు)సాయియాదవ్ ,కేతమ్మ(వార్డు మెంబర్)పాల్గొన్నారు. రసమయి బాలకిషన్ కళాబృందం బీసీ గీతాలను ఆలపించారు. గద్వాల్,ఖమ్మం,వికారాబాద్,తాండూరు,,గ్రేటర్ హైదరాబాద్ నుండి నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వనస్థలిపురంలో పర్యటించిన కార్పొరేటర్ రాగుల

## జైహింద్ బాబు గల్లీలో సిసి రోడ్డు పనుల పరిశీలన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం జైహింద్‌బాబు గల్లీలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం సందర్భంగా కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కార్పోరేటర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, కాలనీ నాయకులు భీరం శ్రీధర్ గౌడ్, కిరణ్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, లక్ష్మణ్, స్వర్ణమాధవి, జాన్, ఇంద్రసేనారెడ్డి, పరమేష్, పురుషోత్తమ్, క్రిష్టియన్ కాలనీ ప్రసిడెంట్ హరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెనన్స్‌తో అమలయ్యే రిజర్వేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్డినెన్స్ తో అమలయ్యే 42 శాతం రిజర్వేషన్ల పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ అన్నారు. మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు బొక్క కాశీనాథ్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో బీసీ నేతలు డాక్టర్ పి వినయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, నరహరి చారి, వీ జే ఆర్ నారగోని, సంధ్యారాణి ,అరుణ్ కుమార్, విజయ్ మహేంద్ర, శెట్టి భాస్కర్, చెన్నయ్య తదితర అతిధులతో కలిసి పాండు యాదవ్ మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలోనే కాకుండా తదనంతరం విద్యా, ఉద్యోగాల్లో సైతం అమలయ్యేలా బీసీలు పోరాటాలు చేయాలని తెలిపారు. ఆర్డినెన్స్ పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏడు శాతం జనాభా లేనివారికి ఈ డబ్ల్యూ ఎస్ పేరిట 10% రిజర్వేషన్లు అమలు చేస్తున్న అగ్రకుల పాలకులు, 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కూడా అమలు కాకపోవడం దురదృష్టకరమన్నారు. కనుక బీసీ లందరూ ఐక్యమత్యంతో మన ఓట్లు మనమే వేసుకొని పాలకులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు నరసింహులు ముదిరాజ్, ఎల్ భీమేష్ ,అశ్విని,, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఎలక్ట్రానిక్స్‌లో డాక్టర్ వి.సుహాసినికి పీహెచ్‌డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వి.సుహాసిని డాక్టరేట్ కు అర్హత సాధించారు. పాయింట్ డైపోల్ ఉజ్జాయింపును ఉపయోగించి లిథియం నియోబేట్ లో సర్ఫేస్ థర్మో బైర్ ఫ్రింగెన్స్, థర్మో ఆప్టిక్, థర్మో పోలరైజబుల్ కోఎఫిషియంట్లపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ సుహాసిని అధ్యయనం సారూప్య లిథియం నియోబేల్ యొక్క ఉష్ణోగ్రత-ఆధారిత ఆప్టికల్ లక్షణాలపై దృష్టి పెట్టిందని తెలిపారు. పాయింట్ డైపోల్ ఉజ్జాయింపును ఉపయోగించి, వక్రీభవన సూచికలు, థర్మో-ఆప్టిక్ కోఎఫిషియంట్స్, తరంగదైర్ఘ్యంతో ఎలా మారుతుందో ఆమె పరిశీలించిందన్నారు. ఆమె పరిశోధనల ప్రకారం ఎన్బి 5? అయాన్ల ధ్రువణత తగ్గుతుందని, ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ బా? అయాన్ల ధ్రువణత పెరుగుతుందని వెల్లడైందని, ఇది ఉష్ణపరంగా స్థిరమైన ఆప్టోఎలక్ట్రానిక్ పరికరాలను అభివృద్ధి చేయడానికి కీలకమైన అంతర్దృష్టులను అందిస్తోందని వివరించారు. ఈ పరిశోధన ఫైబర్-ఆప్టిక్ కమ్యూనికేషన్లు, లేజర్ మాడ్యులేషన్, సెన్సార్లు, అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీలకు ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉందన్నారు. డాక్టర్ సుహాసిని కృషి టెలికమ్యూనికేషన్లు, ఏరోస్పేస్, హెల్త్ కేర్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటి అనువర్తనాలలో ఆప్టికల్ పదార్థాల మెరుగైన రూపకల్పన, పనితీరుకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. డాక్టర్ సుహాసిని సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నాలా పూడికతీతను త్వరగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నాలా పూడిక తీత పనులను త్వరగా పూర్తి చేయాలని మల్కా జిగిరి కార్పొరేటర్ శ్రవణ్ హైడ్రా అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన జీహె చ్ఎంసీ,హైడ్రా అధికారులతో కలిసి మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో పర్యటించి, నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ .. లోతట్టు ప్రాంతాల్లో వీలున్న చోట్ల ఇంకుడు గుంతలు నిర్మించా లని అధికారులకు సూచించారు. అదే విధం గా నాలా డిసైలటింగ్ ను త్వరగా పూర్తి చేయాలని, నాలా సీల్ట్ ఇప్పుడే తీయడం ద్వారా వర్షం ముంపుని నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, చంద్రశే ఖర్, విశ్వనాథ్, శ్రీకాంత్ గుప్తా, రవి, హనుమా న్ తదితరులు పాల్గొన్నారు.

# జుట్టు రక్షణకు భృంగరాజ్ భరోసా హిమాలయ ప్రకృతి ప్రచారానికి విశేష స్పందన

చందానగర్ మేజర్ న్యూస్ : జుట్టు రాలే సమస్యలపై సహజమైన పరిష్కారం అందించాలన్న సంకల్పంతో హిమాలయ వెల్‌నెస్ సంస్థ 'భృంగరాజ్ యాంటీ హెయిర్ ఫాల్ షాంపూ'కుసంబంధించిన కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. "జుట్టుకు రాజు" అనే గుర్తింపు పొందిన భృంగరాజ్ భారతీయ మహిళలకు భద్రతా తలపాగా అయ్యేలా ఈ క్యాంపెయిన్ రూపుదిద్దుకుంది. ఈ ప్రచారంలో ప్రకృతి శోభతో నిండిన దృశ్యాలను చూపిస్తూ, చిన్ననాటి స్నేహితుల బంధానికి ప్రతిరూపంగా ఓ హృదయాన్ని హత్తుకునే షార్ట్ ఫిల్మ్ రూపొందించారు. ఊయలపై ఊగే బాలికకు కలిగే భయం "పడిపోతానేమో" అనే ఆందోళన జుట్టు రాలే సమస్యకు ప్రతీకం అయ్యేలా చిత్రీకరించారు. అటువంటి సమయంలో తోడుగా ఉండే స్నేహితురాలు భరోసానిచ్చే హిమాలయ భృంగరాజ్ షాంపూ పాత్రలో దర్శనమిస్తుంది. ఈ ప్రచారాన్ని వివరించిన హిమాలయ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ మాట్లాడుతూ "ప్రకృతి ఆధారిత పరిష్కారాల్లో హిమాలయకి ప్రత్యేక గుర్తింపు ఉంది. భృంగరాజ్ చింతించిన జుట్టుకు బలం, పోషణ కలిగించడంతో పాటు, ఈ ప్రచారం వినియోగదారుల విశ్వాసాన్ని మరింతగా పెంపొందించేలా ఉంటుందని ఆశిస్తున్నాం," అన్నారు. 82.5 కమ్యూనికేషన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, దక్షిణ ప్రాంతాధిపతి నవీన్ రామన్ మాట్లాడుతూ "ఇది కేవలం జుట్టు సమస్య పరిష్కారం కాదేగాని,




అభేద్యమైన స్నేహానికి ప్రతీకగా రూపొందిన కథనం. సహజత, సున్నితమైన భావోద్వేగాల సమ్మిళితంగా ఈ యాడ్ ప్రేక్షకుల్లో అనుబంధాన్ని కలిగించేలా తయారైంది," అని పేర్కొన్నారు. ఈ ప్రచారం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో టెలివిజన్ ద్వారా ప్రసారం కానుండగా, దేశవ్యాప్తంగా డిజిటల్ ఫస్ట్ ప్లాట్‌ఫామ్లపై విస్తృతంగా ప్రచారం జరుగుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇన్‌ఫ్లూయెన్సర్ భాగస్వామ్యాలు, సోషల్‌మీడియా ప్రచారాలు ఈ క్యాంపెయిన్‌కి మరింత శక్తినివ్వనున్నాయి. ప్రకృతి పరిరక్షణలో భాగంగా, వినియోగదారులకు హానికారక రసాయనాలు లేని, నమ్మకంగా పనిచేసే జుట్టు సంరక్షణ పరిష్కారాలు అందించాలన్న హిమాలయ ధ్యేయాన్ని ఈ ప్రచారం విజయవంతంగా ఆవిష్కరిస్తోంది.

# ఉప కమిషనర్‌తో కార్పొరేటర్ భేటీ

## - సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జీహెచ్ఎంసీ శాఖ సర్కిల్ 19కు ఉప కమీషనర్‌గా నూతనంగా వచ్చిన రజినీకాంత్ రెడ్డితో రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మంగళవారం బేటి అయ్యారు. ఉప కమీషనర్‌గా బాధ్యతలు తీసుకున్న మేరకు రజినీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన అనంతరం సీఎన్.రెడ్డి తన డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రహ్మత్‌నగర్ చౌరస్తా అభివృద్ధి, రోడ్ల మరమత్తులు, మౌలిక వసతుల సమస్యలకు త్వరతగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎన్.రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఆర్డినెనన్స్‌తో అమలయ్యే రిజర్వేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్డినెన్స్ తో అమలయ్యే 42 శాతం రిజర్వేషన్ల పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ అన్నారు. మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు బొక్క కాశీనాథ్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో బీసీ నేతలు డాక్టర్ పి వినయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, నరహరి చారి, వీ జే ఆర్ నారగోని, సంధ్యారాణి ,అరుణ్ కుమార్, విజయ్ మహేంద్ర, శెట్టి భాస్కర్, చెన్నయ్య తదితర అతిధులతో కలిసి పాండు యాదవ్ మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలోనే కాకుండా తదనంతరం విద్యా, ఉద్యోగాల్లో సైతం అమలయ్యేలా బీసీలు పోరాటాలు చేయాలని తెలిపారు. ఆర్డినెన్స్ పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏడు శాతం జనాభా లేనివారికి ఈ డబ్ల్యూ ఎస్ పేరిట 10% రిజర్వేషన్లు అమలు చేస్తున్న అగ్రకుల పాలకులు, 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కూడా అమలు కాకపోవడం దురదృష్టకరమన్నారు. కనుక బీసీ లందరూ ఐక్యమత్యంతో మన ఓట్లు మనమే వేసుకొని పాలకులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు నరసింహులు ముదిరాజ్, ఎల్ భీమేష్ ,అశ్విని,, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో వాసు ఆధ్వర్యంలో అమ్మవారి ఆషాడమాస బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపును స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు.

### ఘనంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై15): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆషాడ మాస బోనాల సందర్భంగా పల హారం బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.

CHANGE OF NAME

I, MANJELI SWAMY s/o Bhimaiah, 17-170, Devendar nagar, jawaharnagar, kapra mandal, Medchal-Malkajgiri district- 500087, telangana. change my name as MANJALI MANIKANTA s/o. Bhimaiah in Aadhar.

# కాప్రా సర్కిల్‌లో అభివృద్ధి పనులకు రూ.5.76 కోట్లు నిధులు మంజూరు

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు : మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ లోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రూ.5,76,00,000 (అక్షరాల ఐదు కోట్ల డెబ్బై ఆరు లక్షలు) నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభి వృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సహకరిస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాప్రా సర్కిల్ కే రూ.5,76,00,000 నిధులు కేటాయించారని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చూపుతున్న ప్రత్యేక దృష్టి, సహాకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాప్రా సర్కిల్‌కు మంజూరైన నిధులు, పనుల వివరాలుకాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటిక అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షలు, కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడ లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ.49.50 లక్షలు,ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో శ్రీరామానగర్, అణుపురం కాలనీలలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.13 లక్షలు.నాచారం డివిజన్‌లోని శుభం క్లాసిక్ అపార్టుమెంట్ కార్తికేయనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు,చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.30 కోట్లు, మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.51కోట్లు, ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.46 కోట్లు మంజూరైనాయని మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్





సీతాఫలమండి మేజర్ న్యూస్: జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ కార్యాలయంలో జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్... ఈ కార్యక్రమంలో బిఎంఈయు నగర్ అధ్యక్షులు ప్రకాష్, జోనల్ అధ్యక్షులు జహంగీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, మోహన్‌దాస్, పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి మున్సిపల్ ఉద్యోగులు తమ మొక్కులను తీర్చుకున్నారు.

# ఆకర్షణీయమైన, విద్యుత్ పొదుపు చేసే బిఎల్‌డిసి ఫ్యాన్‌ల కొత్త యుగం

## గార్డ్ ఎయిర్‌విజ్ సిరీస్ మార్కెట్లోకి

జూబ్లీహిల్స్ న్యూస్, మేజర్ న్యూస్: వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ , ఎలక్ట్రికల్స్‌లో భారత దేశపు అగ్రగామి సంస్థ అయిన వి%-%గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, భారతీయ ఇళ్లలో సౌకర్యం, సౌలభ్యం స్టైల్‌లను పెంచడానికి రూపొందించిన, విద్యుత్ పొదుపు ను అందించే బిఎల్‌డిసి సీలింగ్ ఫ్యాన్ ల అత్యాధునిక శ్రేణి ఎయిర్‌విజ్ సిరీస్‌ను పరిచయం చేసింది. సొగసైన సౌందర్యంతో శక్తివంతమైన పనితీరును కలిపి, ఎయిర్ విజ్ ఫ్యాన్ లు 35డబ్ల్యూ శక్తిని మాత్రమే వినియోగిస్తూ బలమైన మోటరుతో నడిచే 370 ఆర్‌పిఎమ్ తో గరిష్ట వేగాన్ని అందిస్తాయని వి%-%గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిథున్ చిట్టిలప్పిల్లి ఆవిష్కరణ ఉద్దేశించి మాట్లాడుతూ మా వినియోగదారుల కోసం మరింత ఎనర్జీ ఎఫిషియెంట్ ఇళ్లను రూపొందించే దిశగా వి%-%గార్డ్ ప్రయాణంలో ఎయిర్‌విజ్ బిఎల్‌డిసి ఫ్యాన్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. వి%-%గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్, సిఇఓ రామచంద్రన్ మాట్లాడగుతూ 'వి%-%గార్డ్ లో, మా దృష్టి ఎల్లప్పుడూ 'స్మార్టర్ టుమారో'ని రూపొందించే విలువ ఆధారిత ఆవిష్కరణలను



అందించడంపైనే ఉంది. ఎయిర్ విజ్ సిరీస్ ఈ దార్శనికతకు నిదర్శనం. సొగసైన డిజైన్ శక్తివంతమైన పనితీరును సజావుగా మిళితం చేస్తుంది అని వివరించారు . వి%-%గార్డ్స్ లక్ష్యానికి కట్టుబడి, ఎయిర్ విజ్ సిరీస్ స్మార్ట్, వినియోగదారు%-%కేంద్రీకృత ఆవిష్కరణను అత్యుత్తమ స్థాయిలో చేస్తోంది. ఇప్పుడు భారతదేశం అంతటా వి%-%గార్డ్ అధీకృత డీలర్లు రిటైల్ అవుట్‌లెట్‌లలో ఎయిర్ విజ్ సిరీస్ అందుబాటు ఉంటుందని తాము, విడుదల ప్రకటనలో వివరించారు.

# మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో ఆర్టీసి డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్: నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,ట్రాఫిక్ నగర జాయింట్ సి.పి. జోయల్ డేవీస్,ట్రాఫిక్-1 డి.సి.పి. రాహుల్ హేగ్డే,ట్రాఫిక్-2 డి.సి.పి. శ్రీనివాస్‌ల ఆదేశాలమేరకు మంగళవారం బేగంపేట్ టి.టి.ఐ. ఇన్‌స్పెక్టర్ నాగుల ఆశోక్, వారి సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా ఆర్టీసి డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ దర్వా తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ ఏ.సి.పి. ఏ.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ వాహనాలను నిర్లక్ష్యంగా నడపడంవల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని,ప్రమాదాల నివారణ ఆనేది ప్రతి ఒక్కరి బాధ్యతఅని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. అందరు తప్పనిసరిగ్గా జీవత భీమా చేసుకోవాలని, జీవన శైలీలో ఆహారం,వ్యాయామంపై దృష్టి పెట్టాలని, మధ్యం సేవించి ఏట్టి పరిస్థితుల్లోను వాహనం నడపరాదని ఆయన హితవు పలికారు. టి.టి.ఐ. ఇన్‌స్పెక్టర్ నాగుల ఆశోక్ ప్రసంగిస్తూ టిజిఆర్టీసి ప్రతి రోజు సుమారు 80లక్షల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు బస్సుల్లో చేరవేస్తుందన్నారు. ప్రతి ఒక్క బస్సులో సుమారు 50నుంచి 60 మంది ప్రయాణికుల ప్రానాలు ఒక డ్రైవర్ చేతిలోనే ఉంటుందని, డ్రైవర్ ఏల్పుడు జాగ్రత్గా బస్సును నడిపి,ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చువల్సిన బాధ్యత వారిమీద ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇనెస్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఆర్టీసి డ్రైవర్లు బస్సులను బస్సు బేలోనే నలపాలని,పిరమితమైన వేగంతోనే బస్సును నడపాలని,రాంగ్ సైడ్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్ డ్రైవింగ్‌ను ఏట్టి పరిస్థితుల్లోను చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది బస్సు డ్రైవర్లు, ఆర్టీసి ఆర్.ఎం. శ్రీలత, డిప్యూటీ ఆర్.ఎం. సరస్వతి,బేగంపేట్ టిటిఐ. కృష్ణ,ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



కాప్రా, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై, అలాగే %ూ% న్యూస్ ఆఫీస్ పై జరిపిన దాడిని తెలంగాణ బి సి పొలిటికల్ జేఏసీ చైర్మన్ సుదగోని హరిశంకర్ గౌడ్ ఖండించారు. మంగళవారం ఆయన, రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్, అందుబాటులో లేనందున డీసీపీ అడ్మిన్ శివకుమార్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ దాడికి కారకులైన ఎమ్మెల్సీ

### సుదగోని హరిశంకర్ గౌడ్

కవిత, ఆమె అనుచరులపైన, ఈ దాడిలో కల్వకుంట్ల కవితకు సహకరించిన మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుదగోని హరిశంకర్ గౌడ్ మాట్లాడు తూ..తీన్మార్ మల్లన్నపై చేసిన దాడి, ఆయనపై చేసిన దాడి కాదు. యావత్ తెలంగాణ లోని రెండు కోట్ల బిసిలపై జరిగిన దాడి అన్నారు. తీన్మార్ మల్లన్న ను అణచి వేయాలనే దురుద్దేశంతోనే ఆయనపై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ హత్యా యత్నానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని కోరారు. ఎవ్వరు ఎన్ని దాడులు చేసినా, ఎన్ని హత్యాయత్నాలకు పాల్పడినా, రేపు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణాలో బిసిలు రాజ్యా ధికారం సాధించు కోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకు లు రజనికుమార్, సుదగోని సుదర్శన్ గౌడ్, సుతారపు రంగయ్య, పనగట్ల చక్రపాణి గౌడ్, తీన్మార్ మల్లన్న వ్యక్తి గత కార్యదర్శి ఎం.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నూతన కమిటీ ప్రకటన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ మంగళవారం నూతన కమిటీని ఆయన ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లెపు చంద్రశేఖర ప్రసాద్, కార్యదర్శి బాకారం లావణ్య,ఏవి రావు , ఉపాధ్యక్షులుగా దుండిగాల అంజయ్య, సుధామల్ల అంజలి, ఓ సుజి, కాంపల్లి సాయిలు, లక్ష్మీకాంతమ్మ ,కార్యనిర్వహక అధ్యక్షులుగా. పి తుల్జా రెడ్డి, మంచాల వెంకటస్వామి, మార్వాడి సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయస్వామి, కోశాధికారిగా హరిప్రసాద్, ముఖ్య సలహాదారు




లుగా బి రంగారెడ్డి ఎం శంకర్రావు అన్వర్ పటేల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ ని ఎన్నుకున్నట్లుగా ఆయన స్పష్టం చేశారు.



మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ శానిటేషన్ సిబ్బంది డిసికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే బోనాల పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఊరేగింపు లో భాగంగా శ్రీ కట్ట మైసమ్మ తల్లి ని దర్శించుకున్న మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... "బోనాల పండుగ మన సంస్కృతిని, సమైక్యతను ప్రతిబింబిస్తుందని మున్సిపల్ ఉద్యోగుల భాగస్వామ్యంతో జరుపుకునే ఈ ఉత్సవం అందరికీ స్ఫూర్తిదాయకం" అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జీహెచ్ఎంసీ ఉద్యోగులు, అధికారులతో పాటు యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్తీ బాట కార్యక్రమంలో అజారుద్దీన్

## – సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రజలకు భరోసా



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్ ప్రజలకు భరోసా కల్పించారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి మంగళవారం డివిజన్‌లో పర్యటించారు. ఈ మేరకు శ్రీరాంనగర్‌లో చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనులను వారు పరిశీలించిన అనంతరం ఇంటింటికి వెళ్ళి తమతమ బస్తీలలో నెలకొన్న సమస్యలపై ప్రజల వద్ద హారా తీశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, బస్తీల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# అసోసియేషన్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చికెన్ షాప్ నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలి

## - మల్కాజిగిరి చికెన్ షాపు అసోసియేషన్ - జీహెచ్ఎంసీ అధికారులకు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తమ అసోసి యేషన్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చికెన్ షాప్ ను తొలగించాలని మల్కాజిగిరి చికెన్ షాపు అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు మల్కాజిగిరి చికెన్ షాపు అసోసియేషన్ నాయకులు మంగళవారం జీహెచ్ఎంసీ వెటర్నరీ సెక్షన్ డిప్యూటీ డైరెక్టర్ సద్గుణ,అలాగే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని వేర్వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి చికెన్ షాపు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ..మా అసోసియే షన్ ప్రకారం షాప్.. షాపుకి నడుమ కనీసం 400 మీటర్ల దూరం ఉండాలని నిర్ణయించా మని చెప్పారు. అయితే ఇటీవల మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ డీమా ర్ట్ రోడ్ లో ఓ వ్యక్తి తమ అనుమతి లేకుండా నియ మ నిబంధనలు ఉల్లంఘించి, కొత్త షాపు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అసోసియేషన్ తరుపున మేము వెళ్ళి మాట్లాడినా వినకుండా, తమ అసోసియేషన్ పై కేసులు పెడతామని తమను బెదిరిస్తున్నా రని వారు వాపోయారు. కావున మా యందు దయ ఉంచి సహాయం చేయాలని మల్కాజి గిరి చికెన్ షాపు అసోసియేషన్ నాయకులు కోరారు. గత సంవత్సరం 2024 లో స్నేహ గ్రూప్, వెన్కాబ్ గ్రూప్ లాంటి పెద్ద పెద్ద సంస్థ లు అసోసియేషన్ కు విరుద్ధంగా షాప్ ఏర్పా టు చేయడానికి ప్రయత్నిస్తే ఈ సమస్యను తాము ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల దృష్టికి తీసుకుని వెళ్ళి, పెద్ద ఎత్తున ధర్నాలు చేసి, ఆ దుకాణాలు ఏర్పాటు చేయకుండా అడ్డు కున్నామని చెప్పారు. అప్పుడు ఆ సంస్థలు అసోసియేషన్ కు మద్దతు ఇచ్చి, ఇక్కడ షాపులు పెట్టమని చెప్పి వెళ్లిపోయారని తెలి పారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకో వాలని మల్కాజిగిరి చికెన్ షాపు అసోసియే షన్ నాయకులు



కోరారు.

# దోమలకు దూరంగా ఉండాలి




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దోమలు కలిగించే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎంటమాలజీ అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి ప్రతిష్టాత్మకంగా నగరంలో చేపట్టిన మస్కిటో అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా మంగళవారం సర్కిల్ నెంబర్ 14, గన్ ఫౌండ్రీ డివిజన్, చాపల్ రోడ్డులో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు దోమలు కలిగించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించేందుకు దోమల నిర్మూలన ఒక్కటే మార్గమని సూచించారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ తిరుపతి రాజు, ఈ ఎఫ్ ఏ భాస్కర్, ప్రిన్సిపాల్ వందనాతివారి, ఇతర అధ్యాపకులు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఏం.జి.బి.ఎస్ లో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం - ఆర్.టి.సి. డ్రైవర్లకు కీలక సూచనలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంచేస్తూ, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (%వీ+దీూ%)లో ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే (ట్రాఫిక్-1), శ్రీనివాస్ (ట్రాఫిక్-2) ల ఆదేశాల మేరకు ఈ సదస్సు నీ నిర్వహించారు.

ఈ అవగాహన శిబిరానికి బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ నేతృత్వం వహించగా, ఈస్ట్ జోన్ ఏసీపీ ఏ. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీపీపీ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల కారణాలు, నివారణ మార్గాలు, డ్రైవింగ్ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సున్నితంగా వివరించారు.

ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, "వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం ఎప్పుడూ ప్రమాదమే. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుంటూ భద్రంగా డ్రైవ్ చేయాలి. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం" అని తెలిపారు .

ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా రోజుకు సుమారు 80 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతుంది. ఒక్కో డ్రైవర్ చేతిలో 50-60 మంది ప్రయాణికుల ప్రాణాలు ఉంటాయి. నిర్లక్ష్యం డ్రైవింగ్ పనికిరాదన్నారు. ప్రమాదాలు ఉచితం కావొచ్చు, కానీ అవయవాలు కాదు," అని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

అంతేకాదు, కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లతో రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్న ప్రతిజ్ఞ చేయించారు. మద్యం సేవించకుండా డ్రైవింగ్ చేయడం, పరిమిత వేగంతో బస్సు నడపడం, బస్సులను బేలోనే నిలపడం వంటి అంశాలపై వివరించారు.

సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, "రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ లాంటి చర్యలు తీవ్ర ప్రమాదానికి దారి తీస్తాయి. డ్రైవర్లు తప్పక నిబంధనలు పాటించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది అర్.టి.సి డ్రైవర్లు, బేగంపేట టిటిఐ కృష్ణ, అర్.ఎం శ్రీలత, డిప్యూటీ అర్.ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# కంటి ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓ నిరుపేదకు కంటి ఆపరేషన్ నిమిత్తం కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు నర్సింగరావు ఆర్థిక సహాయం అందజేశారు. మౌలాలి డివిజన్ పరిధిలోని వడ్డెరబస్తి లోని లక్ష్మ య్య నిరుపేద. ఇటీవల అతని కంటి చూపు మందగించింది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయ కులు నర్సింగరావు మంగళవారం లక్ష్మయ్య నివాసానికి వెళ్ళి పరామర్శించారు. బాధితు డికి తాము అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఉచిత కంటి ఆపరేషన్ చేయిస్తా మని తెలిపారు. ఈ సందర్భంగా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం, నరసింహ, అజయ్, భీమ్ రాజ్, కృష్ణ, మల్లయ్య, కుమార్, నర్సింగ్, జంగయ్య, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను బలి చేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు

● బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుంది ● సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి



కాప్రా, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆర్డినెన్స్‌తో 42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో ఇవ్వడం సులభమైనది కాదని సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్ పాస్ చేస్తూ భారత ప్రెసిడెంట్ కు పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. రాష్ట్రంలోనీ ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిలు బీసీ రిజర్వేషన్లను పట్టించు కోవడం లేదని విమర్శించారు. ఇది పార్టీల మధ్య సమస్య కానే కాదన్నారు. బీసీ రిజ ర్వేషన్ల పెంపు అనేది రాష్ట్రానికి సంబంధించినదని, 60 శాతంగా ఉన్న బీసీలు, గత ఏడు దశాబ్దాలుగా అధికారం నుండి వెలివేయబడుతున్నా రని తెలిపారు. రాజ్యాంగం ఎలాంటి సీలింగును విధిం చనప్పటికీ కోర్టు తీర్పులతో 50% సీలింగ్ ప్రక్రియ మొదలైందన్నారు. 42% బీసీ రిజర్వేషన్లు పార్లమెంటు తీర్మానంతో 9 వ షెడ్యూల్ లో చేర్చితేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. క్రింద పౌర సమాజం ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వ%శీ% అయిష్టంగానే అడుగులు వేసిందని విమర్శించారు. సామాజిక న్యాయం కోర్ ఎజెండాగా చెప్పుకునే కాంగ్రెస్ ఆచరణ లో లోప భూయిష్టంగా వ్యవహరిస్తుందని విమర్శిం చారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీల పట్ల స్పందించినప్పటికీ పార్టీల ఐక్య కార్యాచరణ వైపు కాంగ్రెస్ నడిపించ లేక పోయిందన్నారు. పలు సమస్యల పట్ల ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేస్తూ వస్తున్నది. కానీ రిజర్వేషన్ల సీలింగ్ను ఎత్తివేయడానికి బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎలాంటి ఒత్తిడి తీసుకు రావడం లేదన్నారు. కనీసం ప్రధాన మంత్రికి ఒక్క రిప్రజెంటేషన్ కూడా ఇవ్వలేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమని కనబరుస్తూ వస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ల పట్ల ఐక్య కార్యాచరణ చేపట్టాలని ప్రొఫెసర్ సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమాజ్వాది పార్టీ ఉపాధ్య క్షులు డాక్టర్ నిమ్మ తోట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ కోకటి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ చీఫ్ ఇంజనీర్‌పై విచారణకు డిమాండ్

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ)లో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా దృష్టి సారించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. జేఎన్టీయూలో చీఫ్ ఇంజనీర్‌గా ఉన్న శ్రీనివాసులు అవినీతికి పాల్పడుతున్నారంటూ, ఆయన ఆదాయ లావాదేవీలు, ఆస్తులపై విచారణ జరిపించాలని వారు కోరారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. జేఎన్టీయూ పాలేరు, మహబూబాబాద్ క్యాంపస్ భవన నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలపై, అలాగే మెస్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సీబీఐ లేదా సీబీసీఐడీ విచారణ అవసరమని స్పష్టం చేశారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు మాటల్లోనే అవినీతి దాగి ఉందని, కొన్ని వాయిస్ రికార్డింగ్ సంభాషణలు ఇందుకు నిదర్శనమన్నారు. అనుభవం లేని ఏజెన్సీలకు టెండర్లు కట్టబెట్టడం, నాసిరకమైన ఆహార సరఫరా కారణంగా ఫిర్యాదులు రావడం వంటి అంశాలపై స్పష్టమైన ఆర్థిక ఒప్పందాలు ఉన్నట్లు ఆరోపించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన నరేందర్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రానాకు తక్షణమే



నివేదించడంతో పాటు, నివేదిక తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు "విశ్వవిద్యాలయ ప్రతిష్టను కాపాడాలంటే వెంటనే చీఫ్ ఇంజనీర్‌ను తొలగించి, పూర్తి స్థాయిలో విచారణ జరపాలి" అని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. శాడగొండ కరుణాకర్ రెడ్డి, తేజ, జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో 'కాయ' క్లినిక్ ప్రారంభం

## బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం






కాప్రా, మేజర్ న్యూస్: భారత్లోలో చర్మ సంరక్షణకు ఎంతో ప్రసిద్ధి చెందిన 'కాయ' క్లినిక్ ను మంగళవారం ఏఎస్ రావు నగర్లో ప్రారంభమైంది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాయ' క్లినిక్ దేశంలో 81వ క్లినిక్, నగరంలోని ఏఎస్ రావు నగర్లో 6వదన్నారు. నాకు ఇంత ధైర్యం, నమ్మకం ఎక్కడ నుంచి వచ్చాయంటే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మనపై మనం పెట్టుకునే శ్రద్ధ వల్లే అని చెప్పారు. కాయలో కూడా ఈ విలువలు ఉన్నాయని, నిజాయితీతో కూడిన సేవలు అందిస్తుందన్నారు. కాయ విశ్వసనీయ సేవలతో విస్తరిస్తరించడం చూస్తుంటే హైదరాబాద్ అమ్మాయిగా.. ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా కాయ లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ నిషాంత్ నయ్యర్ మాట్లాడు తూ..ఏ కాయ ప్రయాణం లో ఈ నగరం ముఖ్యమైన దన్నారు. గొప్ప వారసత్వం, ఆదునిక జీవనశైలి ఈ నగరం ప్రత్యకతన్నారు. తక్కువ జీవన వ్యయం, అభివృద్ధి చెందిన ఐటీ రంగం ఎంతో మందిని ఆకర్షిస్తుందన్నారు. దీంతో మా ఆసుపత్రి విస్తరణకు అద్భుతమైన స్థలంగా మారిందన్నారు. ఏఎస్. రావు నగర్ లో క్లినిక్ ద్వారా ఈ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు చర్మ సంరక్షణ సేవలు అందిం చాలన్న మా నిబద్ధతను తెలియజేస్తుందని చెప్పారు. కాయ లిమిటెడ్ హెడ్ డెర్మటాలజిస్టు, సౌత్ ఇండియా మెడికల్ అడ్వైజర్ డాక్టర్ వీనా ప్రవీణ్ మాట్లాడుతూ ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో చాలామంది ప్రొఫెషనల్స్ ఎక్కువ సేపు స్క్రీన్ ముందు ఉండే పరిస్థితి ఉందన్నారు. ఫలితంగా చర్మంపై మచ్చలు, ముడతలు వంటి సమస్యలు వస్తున్నా యన్నారు. దక్షిణాదిలో ప్రధానంగా హైదరాబాద్లోలో వ్యక్తిగత అవసరాలకు తగినట్లు యాంటీ-ఏజింగ్, హెయిర్ రెస్టోరేషన్ చికిత్సల కోసం డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏఎస్ రావు నగర్ లోని ఈ కొత్త క్లినిక్లో అత్యాధునిక సాంకేతికత క్లినికల్ నైపుణ్యంతో ఉత్తమ డెర్మటాలజీ సేవలు అందించాలన్న లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఈ ప్రాంతానికి ఉన్న సౌలభ్యాలను దృష్టిలో పెట్టుకొని క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. నమ్మకమైన సేవలు, నిపుణులైన వైద్యులతో ప్రజల అవసరాలుతీరుస్తున్నామని చెప్పారు. ఈ క్లినిక్ ద్వారా విశ్వసనీయ చర్మ సంరక్షణ సేవలు హైదరాబాద్ లోనే కాకుండా దేశమంతా మరింత మందికి అందించాలన్న కాయ లక్ష్యాన్ని మరోసారి స్పష్టం చేస్తుందన్నారు.ఏఎస్ రావు నగర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమన్నారు. ఈ ప్రాంతంలో ఈ క్లినిక్ కేవలం చర్మ సంరక్షణకే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన సౌందర్యానికి నిలయంగా మారుతుందన్నారు. అత్యాధునిక సాంకేతికతతో కస్టమర్లు ఈ దిగువ సేవలు పొందవచ్చన్నారు. మచ్చలు తొలగింపు, మొటిమలు, లేజర్ హెయిర్ రిమూవల్, యాంటీ-ఏజింగ్ థెరపీలు, మెడి పేషియల్స్, జుట్టు పునరుద్ధరణ. బాడీ కాంటూరింగ్.. ఈ చికిత్సలు అర్హత కలిగిన బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్టుల పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు.

# పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ




హైదరాబాద్ బీ మేజర్ న్యూస్ : రాజ్ భవన్ లో ప్రభుత్వ హై స్కూల్( రాజ్ భవన్ ) లో పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీ.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి పంపిణించేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీనే ప్రజలు గెలిపించారు

## పీసీసీ కార్యవర్గ సభ్యుడు నర్సింహా రెడ్డి

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు మరింత మంది బాధితులు బయట పడుతున్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలతో పాటు వారికి సన్నిహితంగా ఉన్న నేతల ఫోన్లు టాప్ చేసినట్లు సిట్ అధికారుల విచారణలో తేలింది. మాజీ మంత్రి కే. జానారెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు అత్యంత కీలకమైన వ్యక్తులుగా పేరు పొందిన నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి, పీ సీ సీ కార్యవర్గ సభ్యుడు జేలా నర్సింహా రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులు ఆయనను మంగళవారం జూబ్లిహిల్స్ లోని సిట్ కార్యాలయానికి పిలిపించారు. ఎప్పుడెప్పుడు ఆయన ఫోన్లు టాప్ అయ్యాయి, దానివల్ల ఆయన ఎదుర్కొన్న ఇబ్బందుల్ని గురించి వాంగ్మూలం సేకరించారు. ఈ సందర్భంగా జేలా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం అనేక తప్పుడు పనులు చేసిందని.. ఫోన్ ట్యాపింగ్ ద్వారా తమలాంటి వారిని వెంటాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీ నియోజకవర్గమైన దేవరకొండలో తాము పార్టీ కోసం పనిచేస్తున్నామని కక్ష్యతో అనుక్షణం నిఘా పెట్టారని, ప్రచారం కోసం వెళ్తున్నా అడ్డంకులు కల్పించారన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని పేర్కొన్నారు.

# డివిజన్ అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు

## -చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ కర్మంఘాట్ ఓల్డ్ విలేజ్ నందు నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాలువ మరియు సీసీ రోడ్ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రూ.1 కోటి 50 లక్షల తో కర్మన్ ఘాట్ వైయస్సార్ విగ్రహం నుండి భగత్ సింగ్ యువజన సంఘం వరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులు,రూ.60 లక్షల తో కర్మన్ ఘాట్ వైయస్సార్ విగ్రహం నుండి భగత్ సింగ్ యువజన సంఘం వరకు సిసి రోడ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కొరకు రోడ్ ఇరువైపులా అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని రోడ్డును ఆక్రమించి అక్రమంగా షెడ్లను నిర్మించారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాల కారణంగా రాకపోకలకు ఇబ్బందవుతుందని రహదారికి అడ్డంగా నిర్మించిన షెడ్లను త్వరగా తొలగించాలని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ రోడ్డు వెయ్యాలని కాంట్రాక్టర్ ని అధికారులను కోరారు రోడ్ల నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వీలైనంత త్వరగా అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి ప్రతాప్, టి.పి.ఎస్ అర్చన, ఏ.ఈ. సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బసంత్, క్రాంతి నగర్ కాలనీ అధ్యక్షులు ఆనంద్, జనార్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి వరదనీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనుల ను చేపట్టడం జరుగుతుం దని, త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,ఈఈ ఇందిరా బాయ్ ,డీఈ దుర్గా ప్రసాద్ ,ఏఈ సంతోష్, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **న్యూ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్...** మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీకాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై,పలు సమస్యలపై ఇంజినీరింగ్,జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని,న్యూ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.

## బోనాల పండుగ నిర్వహణకు చెక్కుల పంపిణీ : చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బోనాల పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ని 92 దేవాలయాలకు రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు ప్రభుత్వం చెక్కుల రూపంలో అందజేసింది ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్యాలయంలో ఈఓ సత్యనారాయణ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయ నిర్వాహకులకు పండుగ నిర్వహణ నిమిత్తం చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలు నిర్వహించుకోవాలని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలంతా భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల స్థలాల్లోనే బసవతారక్ నగర్ వాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పేదల నివాసాల స్థలాల్లో బసవతారక నగర్ బస్తీ వాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి పరిధిలోని బసవతారక నగర్ బస్తీ వాసులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు నివసిస్తున్న ప్రజలకు కావలసిన నివాస స్థలాన్ని ఇక్కడే ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో అనునిత్యం పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తూనే ఉన్నామని వారు గుర్తు చేశారు. పేదల పక్షాన అనునిత్యం పోరాటం చేసే ఎర్రజెండాను ప్రజల వద్దకు మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. బసవతారక నగర్ ప్రజలపై కొంతమంది పాలకపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు వారిపై కపట ప్రేమ కురిపిస్తూ వారి ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఏ పార్టీ ఎవరి పక్షాన పోరాడుతారో గుర్తుంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.టి.కె. శ్రీదేవిని కలిసి కోరారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.టి.కె. శ్రీదేవిని కలిశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి వెనుకబడి ఉన్న దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు నాగులూరు డి.పోచంపల్లి, దుండిగల్ అలాగే లంబాడి తాండల అభివృద్ధి, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం డా.టి.కె. శ్రీదేవి సానుకూలంగా స్పందించి దుండిగల్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు ఆహ్వానం





ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. రానున్న 20 వతేదిన బోరబండలో జరుగు బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తు కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ మంగళవారం మంత్రులకు, టీపీసీసీ అధ్యక్ష్యులకు ఆహ్వాన కార్డులను అందజేశారు. ఈ మేరకు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ లకు వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని బాబా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు బండారి అశోక్, కాసుల మహేష్ గౌడ్, ఆనంద్, వెంకటేష్ , శంకర్ పాల్గొన్నారు.

## ప్రయాణికుల నమ్మకానికి నూతన ఆరంభం 'ట్రావ్‌ష్యూర్'

SOTC For Holidays.

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అనిశ్చితి పరిస్థితులు, విమాన సర్వీసుల రద్దు, యుద్ధముల వంటి పరిస్థితులు, గగనతల మూసివేతలు, రాజకీయ అశాంతి, అల్లర్లు వంటి ప్రయాణాలకు అంతరాయంగా మారుతున్న కారణాలతో ప్రజల్లో ప్రయాణాలపై భయభ్రాంతులు ఏర్పడుతున్న నేపథ్యంలో, వినియోగదారుల ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్ మరియు దాని అనుబంధ సంస్థ ఎస్ఓటీసీ ట్రావెల్ సంయుక్తంగా 'ట్రావ్‌ష్యూర్' పేరుతో ఒక వినూత్న, సమగ్రమైన ట్రావెల్ భద్రతా కార్యక్రమాన్ని జూలై 15న హైదరాబాద్‌లో ప్రారంభించాయి ఈ కార్యక్రమం అంతర్జాతీయ మరియు దేశీయ గ్రూప్ హాలిడేస్‌పై వర్తించుతూ, అత్యవసర పరిస్థితులలో ప్రయాణికులకు పూర్తి ఆర్థిక రక్షణ, ఉచిత రీఫండ్, రీషెడ్యూలింగ్ సౌకర్యాలు, యుద్ధం లేదా యుద్ధోపమాన పరిస్థితుల వల్ల మారిన విమాన రూట్లపై ఖర్చులను భరించే భద్రతను, గమ్యస్థానంలో తలెత్తే హోటల్ ఖర్చులను భరించే భరోసాను, విదేశీ టూర్లలో వ్యక్తికి గరిష్ఠంగా 1500 డాలర్లు వరకు, దేశీయ టూర్లలో 25,000 వరకు ఖర్చుల రక్షణను కల్పిస్తూ, 24 గంటల కస్టమర్ సపోర్ట్‌తో పాటు అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిపుణుల సహాయం అందించనుంది ప్రయాణికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యత అన్న థామస్ కుక్ అధ్యక్షుడు రాజీవ్ కేల్, భద్రతపై పెరుగుతున్న శంకలనాల మధ్య ప్రయాణాలపై నమ్మకాన్ని తిరిగి కలిగించే నూతన ప్రక్రియగా ట్రావ్‌ష్యూర్‌ను అభివర్ణించగా, ఎస్ఓటీసీ ట్రావెల్ అధ్యక్షుడు నందకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వినియోగదారులకు ఆర్థిక భద్రతను కలిగించి వారి కలల సెలవులను నిర్భయంగా అనుభవించేందుకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు.



విజిలెన్స్ అడిషనల్ ఎస్పి గా బాధ్యతలు స్వీకరించిన ఎం.సుదర్శన్, మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనీ మేయర్ చాంబర్లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మినీ మర్యాదపూర్వకంగా కలిశారు
**(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**

## హెచ్‌బీ కాలనీలో

# కమ్యూనిటీ హాల్ వేలం నిలుపుదలకు కృషి చేస్తా

### ఎంపీ ఈటల రాజేందర్

కాప్రా, మేజర్ న్యూస్:హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్ పై ఉన్న కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియను నిలుపు దలకు కృషి చేస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయనున్నారని దీనిని ఆపాలని కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు కోరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, తదితరులతో మంగళవారం హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి తమ సమస్యను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, దీనిని కాపాడాలని కోరారు.ఈ సమస్యపై స్పందించిన ఎంపీ



ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి అధికారులు, మంత్రులను కలిసి సమస్య పరిష్కరించే విధంగా సహకారం అందిస్తా నని భరోసానిచ్చారు. ఈ వేలం ప్రక్రియను నిలుపుదల కు కృషి చేస్తానని తెలిపారు

## నగర మేయర్ గద్వాల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జీహెచ్‌ఎంసీ పిఆర్‌ఓ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ)గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన దశరథం సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా తో కలిసి మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ ఆయనకు తన అభినందనలు తెలియజేస్తూ, జీహెచ్ఎంసీ అభివృద్ధి పనులు, ప్రజా సేవా కార్యక్రమాలు మరింత ప్రాముఖ్యతతో ప్రజల దృష్టికి తీసుకెళ్లేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు

# బోనాల పండుగ ఏర్పాట్లపై కార్పొరేటర్ సమీక్ష



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బోనాల పండగ ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో పనిచేసి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకునేలా చూడాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్ వార్డు ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ , ఏ ఎం హెచ్ వో డాక్టర్ హేమలత, ఇతర అధికారులు, వివిధ గుడి కమిటీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బోనాల ఏర్పాట్లు ఘనంగా ఉండాలని సూచించారు. ఆషాఢ మాసం బోనాలు డివిజన్ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలిపారు. గుడుల సమీప ప్రాంతాలలో పారిశుద్ధ్యం, మంచినీరు, రోడ్లు, ఎలక్ట్రిసిటీ, వైద్యం వంటి ఏర్పాట్లను పక్కాగా అమలయ్యేలా అధికారులు చూడాలని తెలిపారు. భిన్న సాంప్రదాయాల ప్రజలు నివసించే డివిజన్లో శాంతియుత వాతావరణంలో బోనాలు ముగిసేలా పోలీస్ అధికారులు తమ ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న ఆదివారం ప్రజలు అంగరంగ వైభవంగా డివిజన్ వ్యాప్తంగా బోనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఆషాఢ మాసం బోనాలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## సౌభాగ్యనగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం కాలనీలో పర్యటించారు. కాలనీలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కుప్పలుగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించే విధంగా చూడాలని కాలనీ వాసులు కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ సంబందిత సిబ్బందితో కాలనీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగింపచేశారు. ఎప్పటికపుడు వీదులను శుభ్రం చేయాలని కాలనీలలో చెత్తచెదారాలు పేరుకుపోకుండా చూడాలని ఈ సందర్బంగా కార్పోరేటర్ సానిటేషన్ సిబ్బందికి సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించే విదంగా తగు చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకు కార్పోరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నందకిషోర్, ఆంజనేయులు, ఆదిశేషు, విష్ణు, లక్ష్మణ్, విద్యారెడ్డి, వెంకటేశ్వర్లు, జంగారెడ్డి, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: క్రీడాకారులు ప్రాంతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం విక్టరీ బ్యాడ్మింటన్ అకాడమీని ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులకు కావలసిన శిక్షణ, కనీస సదుపాయాలు కల్పించి నప్పుడే వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే అవకాశముందన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలంటే ఇటువంటి అకాడమీల ప్రాధాన్యత ఎంతైనా ఉందన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు వెంకట రమణా రెడ్డి, చెక్క ప్రసాద్, కోనేరు భాస్కర్, వాసులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్



స్వర్ణరాజ్ శివమణి, బాల్కా సుమన్, గెల్లు శ్రీనివాస్, కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 103వ వార్షిక బోనాల నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయ ఘటం ఊరేగింపు మహోత్సవం



హఫీజ్ పేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ మరియు శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయ ఆధ్వర్యంలో 103వ వార్షిక బోనాల మహోత్సవం ఈరోజు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి బోనాల పూజా కమిటీ అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్ నేతృత్వంలో మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మహోత్సవం సందర్భంగా సబ్జిమండిలోని మహంకాళి దేవాలయం మరియు నల్ల పోచమ్మ దేవాలయం ఘటాలను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు టప్పా చబుత్ర, లోధ్ క్షత్రియ నగర్, మలైమెట్ నటరాజ్ నగర్, కుమ్మరవాడి తదితర వీధుల్లో ఘనంగా సాగింది. ఈ ఊరేగింపును వీక్షించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలతో ఘటంలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బోనాల పూజా కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి దేశబోయిన గోపాల్, సలహాదారులు కట్ట రాజయ్య, సేనాపతి చంద్రశేఖర్, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగ్ రావు, అవుశెట్టి శ్యామ్ సుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బోనాల సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. బోనాల జాతర ఇంకా రెండు వారాలు కొనసాగనుండగా, రాబోయే రోజులలో పలు కార్యక్రమాలు, పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ వర్గాలు వెల్లడించాయి.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: శివారు ప్రాంతాల్లో బోనాల పండుగకు ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పవిత్రమైన బోనాల పండుగను పురస్కరించుకొని, కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలలో మాత్రమే ఏర్పాట్లు చేసి, నగర శివారులో ఉన్న అమ్మవారి ఆలయాలను, ఆలయ పరిసర ప్రాంతాల వద్ద పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్ కుమార్ తో కలిసి శివారు ప్రాంతాల్లోని భక్తులకు కూడా సమగ్రంగా పండుగ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

## ఒబెన్ ఎలక్ట్రిక్ డిజిటల్ ఈవీ అమ్మకాల వ్యూహ విస్తరణలో భాగంగా ఇప్పుడు అమెజాన్‌లో రోర్ ఈజెడ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశపు ప్రముఖ స్వదేశీ, పరిశోధన, అభివృద్ధి ఆధారిత ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్ తన విస్తృత ప్రజాదరణ పొందిన సిటీ కమ్యూటర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, రోర్ ఈజెడ్ ఇప్పుడు అమెజాన్‌లోనూ అందుబాటులో ఉంచింది. భారతదేశవ్యాప్తంగా ఈవీ వాడకాన్ని పెంపొందించడానికి వృద్ధి ఇంజిన్‌గా ఈ-కామర్స్‌ను ఉపయోగించుకునే ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యూహంలో ఇది ఒక ముఖ్యమైన చర్య. ఈ ఆవిష్కరణతో ఒక నమ్మకమైన స్థిరపడిన వేదిక ద్వారా ముఖ్యంగా డిజిటల్ ప్రియులు, మొదటిసారి ఈవీ కొనుగోలు చేసేవారికి ఈవీ కొనుగోలును ఒబెన్ ఎలక్ట్రిక్ మరింత అందుబాటులోకి తెచ్చింది. అసలు ధరపై ?20,000 ఆఫర్‌తో ఇవి వరుసగా ?1,19,999, ?1,29,999 లకు లభిస్తున్నాయి. వేగంగా ఎదుగుతున్న షోరూమ్ నెట్‌వర్క్‌తో పాటు ఆన్‌లైన్‌లోనూ బలమైన ఉనికిని చాటిచెప్పేందుకు ఒబెన్ ఎలక్ట్రిక్ విస్తృత విస్తరణ వ్యూహంలో డిజిటల్ ప్రవేశం ఒక భాగం. ఆటోమొబైల్ రిటెయిల్‌ను ఈ-




కామర్స్ కొత్త పుంతలు తొక్కిస్తున్న వేళ డిజిటల్ ప్రియులు, విలువ కోసం పరితపించే వారు, సౌకర్యం కోరుకునే కస్టమర్లతో కూడిన విస్తృత జనాభాకు బ్రాండ్‌ను మరింత చేరువ చేసేందుకు అమెజాన్‌తో అనుసంధానం సంస్థకు దోహదపడనుంది. ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు %డ% సీఈఓ మధుమిత అగ్రవాల్ మాట్లాడుతూ "మారుతున్న భారతీయ వినియోగదారుల కొనుగోలు తీరుకు అనుగుణంగా అమెజాన్‌లో రోర్ ఈజెడ్ అందుబాటులోకి తీసుకురావడం ఒక వ్యూహాత్మక చర్య. భారీ కొనుగోళ్లుకు ఆన్‌లైన్ వేదికల వైపు వినియోగదారులు అధికంగా వస్తున్న వేళ వారిని చేరుకునేందుకు ఈ-కామర్స్ ఒక ప్రత్యక్ష, నమ్మకమైన మాధ్యమంగా నిలుస్తుంది. ఈజెడ్ స్వీకరణను సౌకర్యవంతంగా, ముఖ్యంగా మొదటిసారి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన కొనుగోలుదారులకు మరింత విస్తృతం చేయాలనే మా ఉద్దేశాన్ని అమెజాన్‌లో రోర్ ఈజెడ్ లాంచ్ ప్రతిబింబిస్తుంది" అన్నారు. ప్రత్యేకమైన సర్వీస్ సెంటర్లతో ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి 50ం నగరాల్లో 150కి పై షోరూమ్‌లకు విస్తరించాలని ఒపెన్ ఎలక్ట్రిక్ లక్ష్యంగా పెట్టుకుంది. తాజా డిజిటల్ రిటెయిల్ విస్తరణతో భారతదేశంలో ఈవీల అన్వేషణ, అనుభూతి, స్వీకరణకు ఉన్న హద్దులు చెరిపేయాలని ఒబెన్ ఎలక్ట్రిక్ చూస్తోంది. అమెజాన్‌లో రోర్ ఈజెడ్ లభ్యత అన్నది కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణలో ఒక కొత్త అధ్యాయానికి సూచికే కాదు సుస్థిర మొబిలిటీని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సంస్థ ఆకాంక్ష, ఆశయాన్ని పునరుద్ఘాటిస్తుంది.

## కుల ఆధారిత వృత్తి కారణంగా బెదిరింపులకు గురైన సెలూన్ యజమానికి తెలంగాణ హైకోర్టు జీవనోపాధి హక్కును సమర్థన ఏ బాధితుని పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజ్యాంగబద్ధమైన జీవనోపాధి హక్కును బలోపేతం చేసే ముఖ్యమైన తీర్పులో, ఒక నిర్దిష్ట కులానికి ప్రత్యేకమైనదిగా భావించే సెలూన్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నందుకు దాని యజమానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు వికారాబాద్ పోలీసులను ఫ్రిన్స్ పురుషులు మరియు మహిళల బ్యూటీ పార్లర్‌కు 24 గంటలూ రక్షణ కల్పించాలని ఆదేశించింది. 2025 రిట్ పిటిషన్ నంబర్ 20015 కింద దాఖలు చేసిన ఈ కేసును ఫిరోజ్ ఖాన్ దాఖలు చేశారు. స్థానిక దుండగులు తనపై దాడి చేసి బెదిరించారని, తన వ్యాపారాన్ని మూసివేయాలని హెచ్చరించారని ఆయన ఆరోపించారు. సెలూన్ నడపడం సాంప్రదాయకంగా మంగలి కుల సభ్యులకు మాత్రమే కేటాయించబడిన వృత్తి అని దాడి చేసినవారు పేర్కొన్నారు. పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది వి. రఘునాథ్, న్యాయవాది మొహమ్మద్ అబ్దుల్ రహీం సూచన మేరకు, ఖాన్ గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సహాయం కోరారని కోర్టుకు తెలియజేశారు. అయితే, సహాయం పొందే బదులు, అతన్ని "సెలూన్ తెరవడానికి ధైర్యం చేయకండిబీ అలా చేస్తే, మీరు క్రూరమైన కేసుల్లో చిక్కుకుంటారు" అని దురుసుగా హెచ్చరించారని ఆరోపించారు. వేరే మార్గం లేకుండా, పిటిషనర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%గ్జ%) కింద తన హక్కులను అమలు చేయాలని కోరుతూ, అన్ని పౌరులకు ఏదైనా వృత్తిని అభ్యసించడానికి లేదా ఏదైనా వృత్తి, వ్యాపారం లేదా వ్యాపారాన్ని కొనసాగించడానికి స్వేచ్ఛను హామీ ఇస్తున్నాడు. హోం ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ, ఈ విషయంలో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిందని మరియు తగిన ప్రక్రియ జరుగుతోందని కోర్టుకు హామీ ఇచ్చారు. రెండు వైపులా విన్న తర్వాత, న్యాయమూర్తి వినోద్ కుమార్ వికారాబాద్ పోలీసులకు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు, ఖాన్ వ్యాపారం యొక్క భద్రత మరియు అడ్డంకులు లేకుండా ఉండేలా చూసుకోవాలని వారికి సూచించారు. కోర్టు ఆక్రమించుకునే ప్రాథమిక హక్కును నొక్కి చెప్పింది మరియు పిటిషనర్ యొక్క చట్టబద్ధమైన వ్యాపారంలో ఎటువంటి జోక్యాన్ని ఖచ్చితంగా నిషేధించింది.

**హైకోర్టు కూడా ఈ క్రింది వాటిని ఆదేశించింది:**

వికారాబాద్ పోలీస్ స్టేషన్ యొక్క పెట్రోల్ మొబైల్ యూనిట్ ఒక నెల పాటు ప్రతి మూడు గంటలకు పిటిషనర్ వ్యాపార ప్రాంగణాన్ని సందర్శించాలి. ప్రతి సందర్శనను నమోదు చేయడానికి మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఒక లాగ్‌బుక్‌ను నిర్వహించాలి. ఈ కాలంలో పిటిషనర్‌కు లేదా అతని వ్యాపారానికి ఎటువంటి ఆటంకం లేదా ముప్పు రాకుండా పోలీసులు నిరోధించాలి. ముఖ్యంగా సామాజిక పక్షపాతం వృత్తిపరమైన ఎంపికలను నిర్దేశించడానికి ప్రయత్నించే సందర్భాలలో, రాజ్యాంగ హక్కుల యొక్క కీలకమైన ధృవీకరణగా న్యాయ నిపుణులు ఈ నిర్ణయాన్ని ప్రశంసించారు. "ఆధునిక భారతదేశంలో ఏ వృత్తికి కులం అడ్డంకిగా ఉండకూడదనే సందేశాన్ని ఈ తీర్పు స్పష్టంగా పంపుతుంది. రాజ్యాంగం సామాజిక సనాతన ధర్మానికి అతీతంగా ఉంది" అని తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది అన్నారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో 900 మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డెస్టినీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎం.డి.సయ్యద్ మగ్బూర్ బుఖారి పాల్గొని రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ యూనియన్ జిల్లా నేతలు కె. శ్రీనివాస్,కె. ఆర్. రాజ్‌కుమార్,,వైదిక్,ముఖీమ్, ఎ.వి.శ్రీధర్, శివకుమార్ తదితరులతోపాటు ఏపిఆర్ఓ ,మహ్మద్ వహీద్ పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో తలపెట్టిన బీసీ ల మహాధర్నాకు హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్. రాంనగర్ డివిజన్ అధ్యక్షులు టీ. శంకర్ ముదిరాజ్. మన్నె దామోదర్ రెడ్డి. గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్. అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు .శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకులు ముదిగొండ మురళి. ప్రవీణ్ ముదిరాజ్. మార్గం అమర్ నేత. తదితరులు పాల్గొన్నారు.: ముషీరాబాద్ మే జెర్ న్యూస్

## బల్దియా సర్కిల్-14 నూతన డి.ఎం.సి. డా. ఉమా ప్రకాష్‌ని కలిసి సత్కరించిన ఆర్.వి.మహేందర్‌కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌: గోషామహల్ బల్దియా సర్కిల్ -14 డిప్యూటీ కమీషనర్‌గా డా. ఉమా ప్రకాష్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం బి.ఆర్.ఎస్. గోషామహల్ ఇన్‌ఛార్జీ ఆర్.వి.మహేందర్‌కుమార్ ప్రత్యేకంగా ఆమెనుకల్సి పుష్పగుచ్చం అందజేసి,శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు జి. యాదగిరి, శంకర్‌లాల్ యాదవ్,జగదీష్ గుప్తా,ప్రదీప్ రాజ్, గణేష్ నాయకులు మర్యాద పూర్వకంగా డి.ఎం.సి.ని కల్సి అభినందనలు తెలియజేశారు.

## చిలకలగూడ కట్ట మైసమ్మ బోనాల పండుగ సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి మేజర్ న్యూస్: చిలకలగూడ కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ సామల హేమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాలు మన సంస్కృతి మన గర్వం. ప్రతి ఏడాదిలాగే పండుగను భక్తి, శ్రద్ధలతో నిర్వహించేందుకు మేము కట్టుబడి ఉన్నామని కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. త్రాగు నీటి సదుపాయలు, కరెంట్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, శుభ్రత పనులు తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ. మహేందర్, దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆందాలు, ఎస్సై ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, జిహెచ్ఎంసి (ఏఈ) కౌశిక్, వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, శానిటేషన్ డి.ఈ. ఇ. వెంకటేష్, ట్రాన్స్‌కో(ఏఈ) శ్రీకాంత్, స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు కుంటి కృష్ణ, శ్రీనివాస్, అమర్నాథ్, జగన్, దేవేందర్, ధర్మవీర్, నాయకులు సాయి యాదవ్, మురళీ, లక్ష్మి, లలిత, పద్మ, అర్చన, చిట్టి ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా భారీ షెడ్ల నిర్మాణాలు, పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అవినీతి అక్రమా నిర్మాణ నిలయంగా హయత్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలే పరమ అవధిగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం,నాగోల్ డివిజన్,హయత్ నగర్ సర్కిల్ పరిధి లోని ఉన్న ప్రాంతాల్లో నిబంధలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు ఎక్కువ సంఖ్యలో కొనసాగుతున్నాయి.రాక్ టౌన్ కాలనీలో భారీ షెడ్,షెడ్డు తో కూడి షట్టర్లు నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలున్నాయి. హయాత్ నగర్ డివిజన్ పరిధిలో బంజారా కాలనీ కి వెళ్లే దారిలో,రాక్ టౌన్ కాలనీలో గృహ వాసుల నివాస స్థలాలకు అనుకోని అక్రమ షెడ్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.అక్రమ షెడ్ నిర్మాణ దారులు తమ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నా రు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయాల్సిన అధికారులు పట్టించుకోకపో వడంలో నిర్లక్ష్యమా..టీ,పి.ఓ, జోనల్ కమిషనర్ అక్రమ షెడ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఔట్సోర్సింగ్ అండ ఉండటంతో ఇదే అదను అనుకొని అక్రమ షెడ్ నిర్మాణదారుడు నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడం స్థానికులను విస్మయానికి గురిచేస్తుంది. ఈ విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు. అయినప్పటికీ షెడ్ నిర్మాణ దారుడు ప్రభుత్వ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ.. అక్రమ షెడ్ నిర్మాణ దారుడు నిర్మించడం చూస్తుంటే అధికారులు మౌనంగా ఉన్నారన్న మర్మం ఏమిటనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది.షెడ్ల నిర్మాణాలకు ఏలాంటి అనుమతులు లేకుండానే ,అధికారులకు లంచాలు ఇచ్చి వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యహరించడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ షెడ్ నిర్మాణాల పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే హయత్ నగర్ జిహెచ్ఎంసి,టౌన్ ప్లానింగ్ అధికారులు అండగా ఉంటూ షెడ్ల నిర్మాణాలకు వత్తను పలుకుతున్నారనే ఆరోవనలున్నాయి.

## రాజకీయ పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షణీయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్... శిక్షణ తరగతులు విజయవంతం
- రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు





చందానగర్, మేజర్ న్యూస్ : కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపు లకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిపిఎస్సీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారికి బోనం సమర్పించే పండగ : కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మల గన్న అమ్మ, ఆది పరాశక్తికి బోనం నైవేధ్యం సమర్పణను తెలంగాణలో ఓ పండుగలా నిర్వహించుకుంటామని, వర్షాకాలం ప్రారంభంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా.. ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ బోనం సమర్పించే పండగ బోనాల పండుగ అని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ గ్రామం జర్నలిస్ట్ కాలనీ చెరువులో వెలసినటువంటి అతి పురాతన ఆలయం శ్రీ చర్ల ఎల్లమ్మ తల్లి ఆలయం నందు నిజాంపేట్ మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. నిజాంపేట్ ప్రజలు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగమ్మ, మహేష్ యాదవ్, శ్రీ వీణ, నాగరాజు యాదవ్, విన్ను, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిసి ప్రజా ప్రతినిధులు ఫోరం ఆధ్వర్యంలో ధర్నా



దుండిగల్ మేజర్ న్యూస్ : ఇందిరా పార్క్ వద్ద మంగళవారం బిసి నాయకుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్దంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యా, ఉద్యోగాల్లో బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బండి రమేష్ పుట్టిన రోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్లో సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్రెడ్డి, నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు శ్రీ వివేకానంద నగర్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కేక్కట్చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఇమ్రాన్, రంగారావు, అహ్మద్, వెంకటేష్, కృష్ణమూర్తి, సతీష్రెడ్డి, పవన్ కుమార్, సత్యనారాయణ, అనిల్ కుమార్, రమేష్ ఆచారీ, మహేష్, సీతారామయ్య, సాంబయ్య, ధర్మారావు, వెంకటేశ్వర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాల పనులు ప్రారంభం



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ప్రణాళికబద్దంగా అభివృద్ధి పనులు ప్రారంభం అవుతున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలో గల అజయ్ నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. నూతన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు ,ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వర్షపునీరు కొన్ని కొన్ని గల్లీల్లో నీటి సమస్య పరిష్కారం చేయాలని, ఔట్ లేట్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, శివారు ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రతి ఒక్కరికీ మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షపు నీరు నిలబడకుండా అధికారులచే చర్చించి తగు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, నూతన ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేస్తామని,పార్టీలకు అతీతంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అన్నారు.కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారస అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి ,కాలనీవాసులు రామకృష్ణ, విఠల్ రావు,సంపత్ గుప్తా ,వెంకటేశ్వర్,వాసుదేవరావు,బాలచంద్ర, రవికుమార్,గజ్జల అశోక్ పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ, సాంస్కృతిక రంగాలలో యువతను ప్రోత్సహించాలి

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : భాషా సంస్కృతి పరిరక్షణే ధ్యేయంగా ఏర్పడిన తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభావంతులకు మేధావులకే పురస్కారాలు ఇవ్వడం కాకుండా సాహితీ సాంస్కృతిక రంగాలలో అభిరుచి, ఆసక్తిగల యువతను గుర్తించి వారిలో సృజనాత్మకతను పెంపొందించే ప్రణాళిక రూపొందించే విధంగా ఉపాధ్యక్షులు చర్యలు తీసుకోవాలని తెలంగాణా రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు . తెలుగు విశ్వవిద్యాలయం లోని నందమూరి తారకరామారావు కళామందిరంలో తెలుగు విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన 12 మంది ప్రముఖులను 2023 సంవత్సర ప్రతిభా పురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని పురస్కార గ్రహీతలకు 20,116/-ల నగదుతోపాటు శాలువ, అభినందపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతృభాష తెలుగును కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ విధిగా తీసుకోవాలని కోరారు . అన్య భాషలను ద్వేషించకుండా గౌరవించుకోలని అన్నారు. సింగరేణి కాలరీస్ సిఎండి ఎం.బలరామ్ మాట్లాడుతూ.. సాహిత్యం, కళల ద్వారా సమాజాన్ని మేల్కొలిపి చైతన్యవంతులను చేస్తున్న ప్రతిభామూర్తులను గుర్తించి వారిని తగురీతిన పురస్కారాలను అందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య నిత్యానందరావు పురస్కారగ్రహీతలను సభకు పరిచయం చేస్తూ వారిలోని అసాధారణ ప్రతిభా విశేషాలను వివరించారు. తొలుత కార్యక్రమానికి వర్సిటీ రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు అతిధులను స్వాగతం పలికి వివిధ రంగాలలో తెలుగువర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. సభా కార్యక్రమానికి ముందు జానపదరంగంలో పురస్కారాన్ని అందుకున్న కడకంచి పాపయ్య తన బృందంతో జాన పద ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న పురస్కార గ్రహీతలు విశ్వవిద్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమానికి విస్తరణసేవా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామ్మూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

**లిపురస్కార గ్రహీతలు** ఎలనాగు (కవిత్వం), డా. ప్రభల జానకి (విమర్శ), ఆచార్య ఆర్.లక్ష్మీరెడ్డి (చిత్రలేఖనం), ఎ.సంపత్ రెడ్డి (శిల్పం), పేరిణి రమేష్ లాల్ (నృత్యం), బి.హరిప్రియ (సంగీతం), కాసుల ప్రతాపరెడ్డి (పత్రికారంగం), గుమ్మడి గోపాలకృష్ణ (నాటకరంగం), కడకంచి పాపయ్య (జానపదరంగం), ధూళిపాళ మహదేవమణి (అవధానం), ఆచార్య కె.మలయవాసిని (ఉత్తమరచయిత్రి), డా.శాంతి నారాయణ (నవల/కథ) అవార్డులను అందుకున్నారు.

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 'భట్టి విక్రమార్క' దిష్టిబొమ్మ దహనం



కొంపల్లి, మేజర్ న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భట్టికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రామచంద్రరావుపై భట్టి విక్రమార్క ఉద్దేశపూర్వకంగానే వ్యాఖ్యలు చేశారని, బూత్ అధ్యక్షుడు స్థాయి నుంచి జాతీయ అధ్యక్షుడు వరకు బీజేపీలో ఒక క్రమమైన పద్ధతిలో ఎన్నిక జరుగుతుందని, పార్టీ సంస్థాగత, అంతర్గత విషయాల్లో భట్టి విక్రమార్క జోక్యం చేసుకొని మాట్లాడటం సరికాదని హితవు పలికారు. 2024 మే 4వ తేదీన హైకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించకుండా.. ఎలాంటి ఆధారాలు లేకుండా రోహిత్ వేముల కేసులో రామచంద్రరావుపై నిరాధార ఆరోపణలు చేస్తే బీజేపీ కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదని, భట్టి విక్రమార్క నివాసాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణ ప్రజల పక్షాన మాట్లాడుతూ.. ఎన్నికల హామీలు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజులలోపు పూర్తి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తేనే దళితులు గుర్తొస్తారని... లేకపోతే దళితుల ఊసే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎత్తరని ఎద్దేవా చేశారు. మొట్టమొదట కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందజేయాలని దాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితులకు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారో.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విదేశాలలో రాహుల్ గాంధీ భారతదేశన్ని, భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కుటుంబం ఎంత పెద్ద నేరం చేశారో దేశ ప్రజలకు తెలుసని అన్నారు. భట్టి విక్రమార్క భేషరతుగా రామచంద్రరావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు భిక్షపతి యాదవ్, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, ఓబీసీ జిల్లా కార్యదర్శి రవికుమార్ యాదవ్, నిజాంపేట్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము, నిజాంపేట్ ఉపాధ్యక్షులు సాయి, సురేష్, వెంకటేష్ ముదిరాజ్, కైలాష్, ఈశ్వరరావు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కమలాకర్, కిరణ్, ప్రవీణ్, హాసన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో పదోన్నతి విషయంలో అన్యాయానికి గురిఅవుతున్న జోన్ -6 సీనియర్ అసిస్టెంట్లు

మే నెలలో సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించి చేతులు ఏత్తివేత.....

నూతన ప్రిన్సిపల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హనుమంతుగారు అయినా సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పిస్తారా.....!

సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో గత చాలా ఏళ్లుగా జోన్ -6 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా 20 మందికి పదోన్నతిని కల్పిస్తున్నట్లు అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరి జ్యోతి బుద్ధ ప్రకాష్ తగిన ఉత్తర్వులు జారీ చేసి,వెంటనే చేతులు ఏత్తేశారు. ఇంకేముంది, తమకు ఏట్టకేలకు పదోన్నతి లభించిందన్న ఆనందం ఒక ఒక్కరోజు మురిపంగానే మిగిల్చి,వారిని మరింత నిరాశకు గురిచేశారు. పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించి, వెను వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు యు టర్న్ తీసుకోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అయినా వీరికి ప్రమోషన్లు ఇస్తున్నట్లు ఏందుకు ప్రకటించారు.... వెంటనే ఎందుకు వారి ప్రమోషన్లు ఇవ్వకుండా ఏందుకు చేతులు ఏత్తివేసినట్లు అనే విమర్శలు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో వినవస్తున్నాయి. ఇదిలా మే నెలలో ప్రకటించిన 20 మంది సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ.జాయింట్-2గా పదోన్నతి కల్పిస్తున్న వారిలో కేవలం ఒక్కరికే పదోన్నతి కల్పించి, వెంటనే పోస్టింగ్ ఇవ్వకుండా కాలయాపన చేసి, కొంత సమయం తర్వాత పదోన్నతి పొందిన అధికారికి పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిసింది. చేతులుదులుపుతున్నట్లు తెలిసింది. అయినా పదోన్నతులు కల్పిస్తున్నట్లు గొప్పగా ప్రకటన చేయడం, ఆ తర్వాత చేతులు ఏత్తివేయడం ఏంతవరకు సమంజసమని పదోన్నతికి నోచుకోని సీనియర్ అసిస్టెంట్లు వాపోతున్నారు. తామేమి పాపం చేసినట్లు,తమకు న్యాయంగా రావల్సిన పదోన్నతిని ఎందుకు నిలిపివేసినట్లు అనే విమర్శలు వినవస్తున్నాయి. నూతన ప్రిన్సిపల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హనుమంతు సార్....గారైనా సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పిస్తారా.....! సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ.జాయింట్-2గా పదోన్నతి కల్పిస్తున్నట్లు 20 మందిని ప్రకటించిన అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరి హాయంలో పదోన్నతి నోటికాడికి వచ్చినట్లే వచ్చి, చేజారిపోయి,తీవ్ర నిరాశకు గురిఅయిన 19 మంది సీనియర్ అసిస్టెంట్లకు,కొత్తగా ప్రిన్సిపల్ సెక్రెటరి కమ్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజీవ్‌గాంధీ హనుమంత్ హాయంలోనైనా పదోన్నతి లభించక అందరి దృష్టిలో భంగపాటుకు గురిఅయిన జోన్ -6 సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ.జాయింట్-2గా పదోన్నతి కల్పించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ పేరు,ప్రతిష్టను నిలిపేవిధంగా తగిన దృష్టిని కేంద్రీకరిస్తారనే గొప్ప ఆశతో సీనియర్ అసిస్టెంట్లు ఏదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా మే నెల 3వ తేదిన న్యాక్‌లో పదోన్నతి ఆర్డర్ కాపీలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారులు ప్రత్యేకంగా పత్రికలకు తగిన ప్రకటనను జారీ చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే ఆరోజున 20 మందికి ఎస్.ఆర్.ఓ.జాయింట్-2 గా పదోన్నతి ఆర్డర్ కాపీలను ఇవ్వవల్సి ఉండగా, కేవలం ఆ రోజు ఒకరికే పదోన్నతి ఆర్డర్ కాపీని అందజేసి చేతులు దులుపుకున్న విషయం తెలిసిందే. వాస్తవానికి 2025 డిసెంబర్‌లోగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలోనున్న అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు బహిరంగంగా ప్రకటించినప్పటికి,అంతా వట్టిమాటలే అని తేలిపోయిందనే విమర్శలు ఉద్యోగుల్లో వినవస్తున్నాయి. ఏన్నో ఏళ్లుగా పదోన్నతికికోసం ఏదురుచూస్తున్న తమకు, ఆకస్మాత్తుగా పదోన్నతి వచ్చినట్లువచ్చి,చేతినుంచి జారిపోవడంపట్ల వారు తీవ్ర నిరాశకు గురిఅవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్న రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో విధులు నిర్వహిస్తూ,గత ఏన్నో ఏళ్ళుగా పదోన్నతికోసం ఏదురుచూస్తున్న సీనియర్ అసిస్టెంట్లను ఎస్.ఆర్.ఓ.జాయింట్-2 పదోన్నతిని కల్పించి, ఆదుకోవల్సిన పూర్తి బాధ్యత ఆ శాఖకు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ సెక్రెటరి,కమీషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతుమీదే ఉంది. ఈ విషయంలో నూతన ప్రిన్సిపల్ సెక్రెటరి మానవత్వంతో స్పందించి, చేతికివచ్చినట్లే వచ్చిన పదోన్నతికి తగిన న్యాయం చేసి, చివరి నిమిషంలో పదోన్నతికి నోచుకోలేక నిరాశతో విధులు నిర్వహిస్తున్న 19 మంది సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా పదోన్నతి కల్పించి వారిని ఆదుకోవల్సిన అవసరం ఎంతో ఉంది. వీరీ పదోన్నతి విషయంలో నూతన ప్రిన్సిపల్ సెక్రెటరి ఏలాంటి నిర్ణయం తీసుకుంటారో ఏదురుచూడాలి.

# రోడ్డు గుంతలకు మరమ్మతులు

**- నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్న కమిషనర్- ఇప్పటి వరకు 2871పాట్ హెూల్స్ రిపేర్**






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జిహెచ్ఎంసి లో ప్రజల ఇబ్బందులను తొలగిం చేందుకు చేపడుతున్న రోడ్డు భద్రత చర్యలో బాగంగా నిర్వహిస్తున్న ఇంటెన్సివ్ మెయింటనెన్స్ డ్రైవ్ నేపథ్యంలో గుర్తించిన 8380 పాట్ హెూల్స్ లో నేడు వివిధ ప్రాంతాల్లో ఉన్న 2871 గుంతలకు మరమ్మ త్తులు చేసినట్లు సిఈ మెయింటనెన్స్ సహదేవ్ రత్నాకర్ తెలిపారు. నిన్నటి వరకు 2279 పూర్తి చేయగా మంగళవారం 592 పూర్తి చేసారు. ఇంకా క్యాచ్ పిట్ 94 అటెండ్ చేయగా అందులో 23 క్యాచ్ పిట్ కవర్ రీప్లేస్మెంట్ చేశారు. పాట్ హెూల్స్ వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా మరమ్మత్తులు నిర్ణిత కాలవ్యవధిలో పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశాలు చేసినట్లు సిఈ సహదేవ్ రత్నాక్సర్ తెలిపారు. పాట్ హెూల్స్ తో పాటుగా 12 క్యాచ్ పిట్స్ కవర్స్, 2 మీడియం మరమ్మతులు చేసినట్టు సి ఈ వివరించారు.

# టీజీపీసీబీలో బోనాల పండుగ సంబురాలు



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రధాన కార్యాలయంలో బోనాల పండుగ సంబురాలు కన్నుల పండువగా జరిగాయి. మంగళవారం నిర్వహించిన బోనాల జాతరలో మహిళా ఉద్యోగులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ కోరికలు తీర్చమని వేడుకున్నారు. ఆనందోత్సాహాల నడుమ సంబురాలను ఆట పాటలతో జరుపుకున్నారు. ఉద్యోగులంతా అమ్మవారికి జయజయధ్వానాలు చేస్తూ ప్రజలందరినీ చల్లంగా చూడాలని,కష్టాల నుంచి గట్టెక్కే శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ సంబురాల్లో టీజీపీసీబీ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది,టీజీపీసీబీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.మధు గౌడ్,జనరల్ సెక్రటరీ ఆర్.నవీన్ గౌడ్,వివేకానంద మూర్తి,రాజా రమేశ్,వెంకట్ రావు,స్వామి,బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బీసీలకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని, ధర్నాలు జరుగుతూనే ఉంటాయని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియాగౌసుద్దీన్ అన్నారు. మంగళవారం ఇంద్రాపార్కు ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన బీసీ హక్కుల ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో తక్షణమే ప్రవేశపెట్టాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్, మహిళలకు 32 శాతం రిజర్వేషన్ విద్యారంగంలో 42 శాతం తప్పనిసరిగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేసారు. జీవోల పేరిట బీసీలకు మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు నాగుల సత్యం, కందాడి రాంరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, యోగిరాజు, డానియల్, బాబి, తాలాబత్తుల లక్ష్మి, పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
16 జూలై 2025

# సందడిగా టీసీఈఐ ఈవెంట్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2025 ప్రదానం..

## - ఈవెంట్స్ రంగంలో విజయాలకు ప్రతిష్టాత్మక గుర్తింపు...

## - పలు విభాగాల్లో 100కు పైగా అవార్డులను అందజేత




హైదరాబాద్, మేజర్ న్యూస్ః తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన టీసీఈఐ ఈవెంట్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2025 ప్రదానోత్సవం అట్టహాసంగా సాగింది. నగరంలోని గండిపేట, ఉస్మాన్ సాగర్ రోడ్‌లో ఉన్న సవాయ కన్వెన్స్ లో 'డిజైన్ బై రాజా %-% టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ సహా దేశవ్యాప్తంగా పలువురికి 4 ప్రధాన విభాగాలతో పాటు విభిన్న విభాగాలలో 100కు పైగా అవార్డులను అందించారు. ఈ 8వ ఎడిషన్ అవార్డులు అత్యుత్తమ ప్రతిభ, సృజనాత్మకత ఆవిష్కరణలకు పట్టం కట్టాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరయ్యారు. టీసీఈఐ అధ్యక్షుడు బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, ఎక్సలెన్స్ అవార్డ్స్ కన్వీనర్ రమేష్ కే. ముప్పన, కో కన్వీనర్లు సుధాకర్ యెరాబాది, హిరేష్ రెడ్డి, టీసీఈఐ వర్కింగ్ కమిటీ ముఖ్య అతిథులతో కలిసి అవార్డులు అందజేశారు.

'పెర్ల్ ఆఫ్ హైదరాబాద్' విభాగంలో తెలంగాణలో పనిచేస్తున్న ఈవెంట్ నిర్వాహకులను సత్కరించారు. దీంతో పాటు 'జెమ్ ఆఫ్ ఇండియా' విభాగంలో భారతీయ ఈవెంట్స్ పరిశ్రమ అత్యుత్తమ నైపుణ్యాన్ని కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఇక 'జెడ్ ఆఫ్ హైదరాబాద్' విభాగంలో స్థిరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారికి పురస్కారాలు అందజేశారు. వీరిలో స్వస్తిక్ సప్లైయింగ్ కంపెనీకి చెందిన అనిల్ కుమార్ లకోటియా, క్యాట్‌ప్రో ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టై మెంట్ లిమిటెడ్‌కు చెందిన పింగళి విద్యాసాగర్, ఎ టు జెడ్ ఫంక్షన్ ఆర్గనైజర్స్‌కు చెందిన ఎండీ మక్సూద్ అలీ, మొఘల్ క్యాటరర్స్‌కు చెందిన మోయిన్ ఖాన్, క్లాసిక్ 3 గ్రూప్‌కు చెందిన కిషన్ అగర్వాల్ ఉన్నారు.

ఇద్దరికి లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు..

తెలంగాణలో ఈవెంట్ రంగ వృద్ధికి ఎంతో కృషి చేసిన ది నామ్‌ధారి బిజినెస్ గ్రూప్‌కు చెందిన సూరత్ సింగ్ మల్హోత్రా, మ్యూజికల్ వేవ్స్‌కు చెందిన కొమ్ము ఆదర్శ్ కుమార్ జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఇవి కాకుండా ముఖ్యమైన అవార్డు విభాగాలలో ఈవెంట్ ఆఫ్ ది ఇయర్, బెస్ట్ కార్పొరేట్ ఈవెంట్ మేనేజర్, బెస్ట్ వెడ్డింగ్ ప్లానర్, బెస్ట్ డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లానర్, బెస్ట్ ఎంఐసీఈ ఈవెంట్ ప్లానర్‌లతో పాటు సౌండ్, లైటింగ్, టెక్నాలజీ ఫర్నిచర్ ఇన్వెంటరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు అవార్డులు గెలుపొందారు. టీసీఈఐ వర్కింగ్ కమిటీ సమక్షంలో జయేష్ రంజన్ పటేల్ రమేష్ రెడ్డి విజేతలకు అవార్డులను అందజేశారు. ఈ పురస్కారాల్లో ప్రతి అవార్డు పరిశ్రమలో వృత్తిపరమైన విజయాలకు గుర్తింపుగా నిలువనుంది.

# చాంద్రాయణ్‌గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన క్యాబ్ డ్రైవర్ మర్డర్ కేసును చాంద్రాయణ్‌గుట్ట పోలీసులు ఛేధించి,హత్యకు పాల్పడిన నిందితుడిని మంగళవారం అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను చాంద్రాయణ్‌గుట్ట డివిజన్ ఏ.సి.పి. ఎ. సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.... మృతుడు హఫీజ్‌బాబానగర్‌లోని హసన్ పహిల్వాన్ ఫామ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అబ్దుల్ అజీజ్ (24) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడని,హత్యకు పాల్పడిన నిందితుడు కంచన్‌బాగ్‌లోని హఫీజ్‌బాబానగర్‌కు చెందిన యూసుఫ్ అలియాస్ గుల్లు (18)లు బాల్య స్నేహితులు. వీరిద్దరు ఒకే ప్రాంతంలోనే ఉండేవారు. నిందితుడు గంజాయిని అక్రమంగా అమ్మేవాడని,తనకు ఆర్థికంగా సహకరించాలంటూ హతుడు అబ్దుల్ అజీజ్‌ను కూడ గంజాయి అమ్మే ఉచ్చులో దింపినట్లు ఏ.సి.పి. తెలిపారు. అయితే వీరిద్దరిమధ్య గంజాయి వ్యాపార లాభాల లావాదేవీలో మనస్పర్థలు తలెత్తడంతో, నిందితుడు యూసుఫ్ ఏట్టకేలకు తన స్నేహితుడైన అబ్దుల్ అజీజ్‌ను హత్య చేసేందుకు తగిన ప్రణాళికను రచించి, అందులో భాగంగా ఈనెల 11వ తేది రాత్రి బాలాపూర్ 100 ఫీట్ రోడ్డులోని జిప్‌టో స్టోర్ ప్రాంతంలో అతి దారుణంగా హతుడు అజీజ్‌ను అతి కిరాతకంగా గుల్లు హత్యచేసి పరారీ అయ్యాడని ఆయన చెప్పారు. హతుడి కుటుంబీకుల



ఫిర్యాదు మేరకు తమ పోలీసులు కేసు నమోదుచేసి, నిందితుడిని పట్టుకునేందకు ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి,హత్యకు పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా అరెస్టుచేసి,మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి.ఏ. సుధాకర్ తెలిపారు. ఈ దాడి కేసును సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.చైతన్యకుమార్ ఆదేశాలమేరకు, అదనపు డి.సి.పి. కె. శ్రీకాంత్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఏఆర్. గోపి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మర్డర్ కేసును ఛేధించారు.

# నృత్య గురువులకు జీవనోపాధి కల్పించాలి : అనూహ్య రెడ్డి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నృత్య గురువుల నుంచి కూడా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహ కమిటీ సభ్యులుగా చేర్చాలని కోవిద ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ అధ్యక్షురాలు డా: పి .అనూహ్య రెడ్డి డిమాండ్ చేశారు. నృత్య గురువులందరికి రవీంద్రభారతిలో అందరికీ అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని గురువుల తరపున విజ్ఞప్తి చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం, కోవిద ఆర్ట్స్ %డ% కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన నృత్య గురువుల సమస్యలపై సమాలోచన సభాకార్యక్రమం తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాబందువు కోవిద ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ అధ్యక్షురాలు డా: పి .అనూహ్య రెడ్ పాల్గొన్నారు.

# కవితా గానం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కొసరాజు ఆర్తి జాహ్నవి మెమోరియల్ ట్ర స్టు ఆధ్వర్యంలో కవి సమ్మెళ్ళనం జరిగింది.సాహితీ కిరణం ఈ వేడుకను నిర్వహించారు. పొత్తూరి సుబ్బారావు కొసరాజు రాజేంద్ర ప్రసాద్ పెద్దూరి వెంకట దాసు అతిథులుగా పాల్గొన్నారు.15 మంది కవులు కవితా గానం చేశారు. తంగిరాల చ క్ర వర్తి గజవెల్లి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ తదితరులు కవులు పాల్గొన్నారు.



# కొంపల్లి మున్సిపాలిటీలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - కొంపల్లి బీజేపీ అధ్యక్షులు పెద్దబుద్ధుల సతీష్ సాగర్



కొంపల్లి, మేజర్ న్యూస్ః కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొంపల్లి బీజేపీ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణా రెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అవని గార్డెన్ డ్రైనేజీ, పోచంపల్లి రోడ్డులోని అపర్ణ ఫామ్ గ్రూవ్ నుండి రాయల్ పార్క్ వరకు రోడ్డు, దూలపల్లి, జయభేరి, ఎన్.సి.ఎల్ కాలనీలోని పలు సమస్యలను కమిషనర్ కి వివరించారు. వర్షాకాలంలో ఈ సమస్యల తీవ్రత అధికంగా ఉంటుందని తద్వారా అక్కడి కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితరావు, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బూర్గుబావి అశోక్, కొంపల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, కోశాధికారి ఉప్పరి మహేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం-బోనాల పండుగల్లో 478 మంది పోకిరీగాళ్ళను పట్టుకున్న నగర షీ టీమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మొహర్రం ఊరేగింపు-బోనాల పండుగ ఊరేగింపులను తిలకించేందుకు వచ్చిన మహిళలను అసభ్యకరంగా ప్రవర్తించడం,ఈవ్ టీజింగ్‌లకు పాల్పడిన 478 మందిని షీ టీమ్ పోలీసులు పట్టుకున్నారు. వీరిలో 386 మంది మేజర్‌కాగా, 92 మంది మైనర్లు ఉన్నారని,వీరిలో 288మందిని హెచ్చరించి వదిలివేయడం జరిగిందని,నలుగురిమీద పెట్టీ కేసులు నమోదు చేసినట్లు నగర ఉమెన్ సేఫ్ట్ వింగ్ డి.సి.పి. డా. లావణ్య జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. గోల్కొండ బోనాలు,బల్కంపేట అమ్మవారి కళ్యాణం,బోనాలు,సికింద్రాబాద్‌లోని శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల్లో పోకిరీగాళ్ళమీద తమ పోలీసులు పూర్తి దృష్టి పెట్టారని,ఈ సందర్భంగా 124 అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,1405 పబ్లిక్ స్థలాలవద్ద షీ టీమ్ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ పోకిరిగాళ్ళమీద తగిన నిఘాను పెట్టడం జరిగిందని,ఈనెల 20వ తేదిన పాతబస్తీ బోనాలను పురస్కరించుకుని 14 షీ టీమ్ బృందాన్ని ప్రత్యేకంగా నియమించినట్లు డి.సి.పి. లావణ్య పేర్కొన్నారు.

# షేక్ పేట డివిజన్ నాయకులు బరోడా ఇచ్చిన మాగంటి గోపినాథ్



జుబ్లిహిల్స్, మేజర్ న్యూస్ :షేక్ పేట డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ మాగంటి గోపినాథ్ సోదరుడు మాగంటి వజ్రనాథ్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు తీరుస్తానని భరోసా ఇచ్చారు.

# కురుమలు సామాజిక, ఆర్థిక రంగాలలో రాణించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్(జూలై 15): కురుమలు సామాజిక, ఆర్థికంగా ఎదగాలని కురుమ సంఘం మండ ల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య అన్నారు. మంగళవారం మండల కురుమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అచ్చన పాండు ( ఆకులమైలారం),ప్రధానకార్యదర్శి సిద్దాల శ్రీనివాస్(ముచ్చర్ల)లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ...కురుమల అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని నీతినిజాయితికి మారు పేరు కురుమలు ఉంటారని గుర్తు చేశారు.